నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు సభలు
5-వ పేజీ

ఆంధ్రపత్రిక

బ్యాంకింగ్ చట్టసవరణ బిల్లుపై విమర్శలు
3 వ పే

The Andhra Patrika, Madras. } Regd. No M 1118 Vol 35 No 308 THURSDAY 10th FEBRUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పాకిస్థాన్‌లో గాంధీ విగ్రహ పూజకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 గాంధీజీ ప్రథమవర్ధంతి దినమైన జనవరి 30 వ తేదీన, కరాచీలోని గాంధీవిగ్రహ పాదములకడ పుష్పమాలిక సర్పింపగోరిన భారత హైకమీషనర్ శ్రీప్రకాశ గారికి అనుమతి నిరాకరించుచు, "విగ్రహారాధన ఇస్లాం మత విరుద్ధం గనుక పాకిస్థాన్‌లో అట్టిపని జరుగరా"దని పాకిస్థాన్ ప్రభుత్వం వర్తమానం పంపినట్లు నేడు ధృవపడినది

కెరెన్ తిరుగుబాటుదార్లపై బర్మా ప్రభుత్వ సేనల ఎదురు దండయాత్ర

రంగూన్‌కు ఉత్తరముగా, పశ్చిమోత్తరముగా ప్రచండయుద్ధం

రంగూన్, ఫిబ్రవరి 8 ఇనసీన్‌కు సమీపముగా నున్న కారెన్ తిరుగుబాటు దార్ల కతుణస్థావరమొకటి బర్మా ప్రభుత్వ దేవలక్షేవసైన్యము, గతరాత్రంతా అక్కడ ప్రచండపోరాటము జరిగినట్లు, ప్రభుత్వ మధ్యుల వర్గములవారు నేడు వెల్లడించిరి

రంగూన్ ఇనసీన్‌రోడ్డుపైనున్న శత్రు స్థావరములపై, బర్మా సైనికదళములు, ఫిరంగి సుండ్లను విరజిమ్మే శతఘ్నులను ప్రయోగించినవని బర్మా ప్రభుత్వోద్యోగి తెలిపెను రంగూన్‌కు వాయవ్యముగా 120 కిలోమీటర్ల దూరములోనున్న వాట్టాలిన్ వద్దకారెన్ తిరుగుబాటుదార్లకు, ప్రభుత్వ సేనలకు పోరాటము సాగుచున్నది ప్రోము వద్ద మెహరింపబడియున్న కారెన్ రైఫిల్ దళములు, ప్రభుత్వ సేనలకు లొంగిపోనిరాకరించి, దక్షిణాభి ముఖముగా ప్రయాణించుచున్నవి, ప్రభుత్వోద్యోగి ఒకడు చెప్పెను

తిరుగుబాటుదార్లు రంగూన్, ప్రోంలకు మధ్యగానున్న లెంపూ అనే ప్రధాన రైల్వే కూడలిపైకి పారిపోవుచున్నారు

రంగూన్‌కు ఉత్తరముగా, మాండలే రైలుమార్గము వెంబడి ఉన్న పెగూద్ద, కమ్యూనిస్టు, కారెన్ దళములను, బర్మా ప్రభుత్వసేనలు తరిమివేసి, వాటికి విశేష నష్టము కల్గించినట్లు, నేటిరాత్రి బర్మా సైనిక కార్యాలయము ప్రకటించెను రంగూన్ ఉత్తరముగా 11 మైళ్ళ దూరములోనున్న ఇనసీన్‌వద్ద, రెండు కారెన్ రక్షణ స్థావరములను ప్రభుత్వసేనలు వశపరచుకొన్నట్లు ప్రభుత్వ సైనిక శ్రేణులను భేదించుటకు ప్రయత్నించిన కారెన్ సేనలను వారణం చేసినట్లు, ఈ సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుచున్నవి

రంగూన్‌కు పశ్చిమోత్తరముగా 120 మైళ్ళ దూరములోనున్న వాట్టారిన్‌వద్ద, తిరుగుబాటుదార్లపై బర్మా విమానములు దెబ్బతీసినవి

100 మంది కమ్యూనిస్టులు మాండలే సమీపముగా ఒక పోలీసుస్టేషనుపై దాడి చేసి, ఆయుధములను కాజేసిరి

హిట్లర్ కార్యాలయ భవనపు విధ్వంసం

రష్యన్ ఆక్రమణ అధికారులకని

బెర్లిన్, ఫిబ్రవరి 8 గత యుద్ధ చిచరితలో జాలలో హిట్లరు యుద్ధ తంత్రుత నంతనూ నడిపించిన బెర్లిన్‌లోని ప్రధాన కార్యాలయ భవనమును నేడు రష్యనులు బ్రేలుడు మందుతో ధ్వంసము చేసి నిర్మించుటకు దెంపేట్లు పట్టిన ఈ మహా భవనమును ధ్వంసము చేయుటకు రెండు నిముషములు పట్టినది.

కాసి ప్రహారీగోడలు, వాటి సమీపేళములకు హిట్లరు ఉపయోగించిన బాల్కనీ మాత్రము చెక్కుచెదరలేదు చెదరిపడిన నల్లటి చలకరాళ్లన్నిటినీ రష్యన్ పోలీసులు లారీలు కెక్కించి ఊరిబైటకు తీసుకొనిపోయిరి బెర్లిన్ యుద్ధంలో మరణించిన రష్యన్ సైనికులకు ఈ రాళ్ళతో ఒక స్మారక కట్టడమును వారు నిర్మించదరట

ఇటీవల ఢిల్లీలో ప్రభుత్వభవనమున జరిగిన విందు సందర్భములో తీసిన చిత్రం గవర్నర్ జనరల్ రాజాజీ ఛాయాచిత్రకారుడు సర్దార్ పటేల్ వస్తున్నారు రాజాజీ కుమార్తె శ్రీమతి నామగిరి, సర్దార్ పటేల్ కుమార్తె శ్రీమతి మణిబెన్ పటేల్ ప్రక్కనున్నారు

అణు అస్త్రకంట్రోలు, ఆయుధ విసర్జన

భద్రతామండలిలో సోవియట్ రష్యా కొత్త ప్రతిపాదన

తీర్మానాంశాలన్నింటినీ సమితి సర్వసభ్య సమావేశం ఇదివరకే తిరస్కరించెనని అమెరికా, బ్రిటన్ విమర్శ

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 8 అణు అస్త్రము విషయములోను, సాధారణ ఆయుధముల పరిమితము చేయు విషయములోను సోవియట్ రష్యా నేడు భద్రతామండలికి కొత్త ప్రతిపాదనలకు సూచించెను ఈ సూచనలను పొందుపరచిన ఒక దీర్ఘతీర్మానమును రష్యా ప్రతినిధి జాకబ్ మాలిక్ నేడు భద్రతామండలికి నివేదించెను

సమితి ఆయుధవిసర్జన ఉపసంఘము ఈసంవత్సరము జూన్ 1వ తేదీ లోపున ఇందుకు సంబంధించిన పథకమును తయారుచేయవలసి యుండునని ఆ ప్రకారముగ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా, రష్యాలు తమ ఇప్పటి ఆయుధము మొత్తములో 1950 మార్చి 1వ తేదీ నరికి మూడవ వంతు తగ్గించుకొనవలెనని రష్యా తీర్మానము సూచించుచున్నది.

రష్యా తీర్మానము ఈ విధంగా ఉన్నది "ఇతర దేశములపై తమ విధానములన అమలుజరుపు ఉద్దేశముతో ఇటీవల కొన్ని అగ్రరాజ్యములకు చెందిన దురాక్రమణ శక్తులు కొన్ని కొన్ని రాజ్యములతో చేరుపేరు కూటములను నెలకొల్పుచు, ఆత్యసాధనకు ప్రపంచమంతటా నౌక, వైమానిక స్థావరములను ఏర్పరచుచున్నవి ఆ దేశముల రక్షణకు ఈ స్థావరములు ఎంత మాత్రము అవసరములేదు భద్రతామండలి యీ పరిణామమును గుర్తించుచున్నది" ఇది తీర్మాన పీఠిక ఆయుధ విసర్జనకు సంబంధించిన ప్రతిపాదనలు ఈ విధంగా వున్నవి (1) అణు బాంబులను నిషేధించుచు, పరమాణు శక్తిపై కంట్రోలు విధించుచు పరమాణుశక్తి ఉపసంఘము ఒక ఆదేశమును తయారుచేయవలెను 1950 జూన్ 1-వ తేదీకిపూర్వమే ఈ ఏర్పాటు జరుగవలెను గీర్పాట్లు జరిగినవెంటనే అవి అమలులోకి రావలెను (2) ఆయుధ విసర్జన, అణు అస్త్రములపై అజ్ఞాయిషీ వహించుటకు భద్రతామండలి చట్టమునకు లోబడే ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పవలెను (3) తమ ఆయుధ అంగబలమునకు, అణుఅస్త్రములకు సంబంధించిన పూర్తి వివరములను భద్రతామండలిలోని

(2-వ పేజీ చూడుడు)

స్వీడిష్ సైన్యానికి శిక్షణ

టాండన్, ఫిబ్రవరి 8 తమ సైన్యమునకు చెందిన కొన్ని తరగతులవారు తరిఫీదు కాసులకు హాజరై శిక్షణ పొందవలెనని స్వీడిష్ ప్రభుత్వము ఆదేశించుచున్నట్లు స్టాక్‌హోంరేడియో ఈరాత్రి ప్రకటించినది

విదేశవ్యాపారంలో ఇండియా అచ్చు కోవలసిన సొమ్ములో పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 ఇండియా విదేశాలతో సాగించే వ్యాపారంలో తాను తెప్పించుకునే దిగుమతులకై తాను చేసే ఎగుమతులు కాక ఆ పైన అచ్చుకోవలసిన సొమ్ము గత సం॥ కన్నా 9 కోట్లు పెరిగినదని నేడు భారత శాసనసభలో ప్రకటించబడెను 1948 అక్టోబరులో అంతమయే 9 నెలల విదేశీవ్యాపారంలోనూ ఇండియా 28 కోట్ల 53 లక్షల రూపాయలు అచ్చుకోవలసి వచ్చినది కిందటి సం॥ ఇదేకాలంలో జరిగిన వ్యాపారంలో ఇండియా 19 కోట్ల 52 లక్షల రూపాయలు అచ్చుకున్నది అయితే ద్రవ్యం దుర్లభంగా ఉన్న విదేశాల వ్యాపారంలో మటుకు ఇండియా గత సం॥ 27½ కోట్లు అచ్చుకోవలసివచ్చినది ఇప్పుడు ఆ విధంగా ఇచ్చుకోవలసిన మొత్తం 8 కోట్లు మాత్రమే

మొత్తంమీద విదేశ వ్యాపారంలో ఇండియా ఎక్కువ ఇచ్చుకోవలసి వచ్చుటకు కారణం సులభంగా ద్రవ్యం లభ్యమయే దేశాల దిగుమతులు పెరగటమే ఈ దేశాలలో జరిగే వ్యాపారంలో గత సం॥ ఇండియాకే 8 కోట్లు రావలసి ఉండగా ఈ ఏడు దిగుమతులు పెరిగి మరమే 20 కోట్లకుపైగా అచ్చుకోవలసి వచ్చినది సులభంగా ద్రవ్యం లభ్యమయే దేశాల బాకీలు స్టర్లింగ్ నిలవలనుండి బ్రిటన్ చెల్లించునట్లు చేయవచ్చున ద్రవ్యం దుర్లభంగా ఉన్న దేశాల (అమెరికా మొ॥) వ్యాపారంలో మనం ఇచ్చుకోలసిన మొత్తాన్ని ఇంతగా తగ్గించినందుకు భారతి ప్రభుత్వ వాణిజ్యశాఖను ప్రశంసించవలసి ఉన్నది దిగుమతులపై కంట్రోళ్లను పెట్టి, ఎగుమతులను ప్రోత్సహించి, వాణిజ్యశాఖ ఈ పనిని చేయగలిగినది (స్వ వి)

అమెరికా సహాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 8 యూరపు యను వలసలో అభివృద్ధికార్యక్రమమును శీఘ్రంగా కొనసాగించుటకు అమెరికా పెట్టబడిదారులు వెంటనే పూనుకోవాలని మార్షల్ సహాయరాయభారి అవిరన్ హారిమన్ నేడు ప్రకటించాడు రష్యా ఎన్ని అడ్డంకులు కల్పిస్తున్నా మార్షల్ పథకం జయప్రదంగా కొనసాగుతూ ఉందని హారిమన్ చెల్లడించాడు

ఇండోనీషియా తాత్కాలిక ప్రభుత్వానికి ఈ ఏడాదే అధికారం దఖలు

డచ్ ప్రభుత్వ కొత్త పథకం; రిపబ్లికన్ నాయకులతో సంప్రతింపులు

బటేవియా, ఫిబ్రవరి 8 నిర్బంధంలో ఉన్న ఇండోనీషియా నాయకులతో సంప్రతింపులకు గత ఆదివారం ప్రయాణమై వెళ్లిన రిపబ్లికన్ ప్రతినిధి వర్గానికి ఈ సంవత్సరం జూన్‌మాసం లోపుగా ఇండోనీషియాకు అధికారం దాఖలుచేయడం గురించి డచ్ ప్రభుత్వం మూలవాణిగా కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తున్నది రిపబ్లికన్ రాయభారవర్గం, ఫెడరలిస్టు పక్ష ప్రతినిధులు బంకాదీవిలో డాక్టర్ సాకర్నో, మహమ్మద్ హట్టాలతో ఈ ప్రతిపాదనలు చర్చించి నేడిక్కడ తిరిగి వచ్చినప్పుడు ఈ విషయం బయట పడింది ఈ రెండు వర్గములు తమ బంకాదీవి సమాలోచనలపై ఒక ప్రకటనను త్వరలోనే చేయగలరని తెలియుచున్నది

ఈ ప్రతిపాదనలలో క్రొత్త ఏమీ లేదు తూర్పు ఇండోనీషియా అభ్యుదయప్రభుత్వం 8 మాసాల క్రితం ఈ సూచనలను చేసియుండును పునర్నిర్మాణ కాలమునసమందే సర్వాధికార ప్రదానం జరగాలన్నదే ఈ సూచనలలో ముఖ్య విషయం అధికారం దఖలు అయినతరువాత ఒక నిర్ణీతకాలం వరకూ డచ్‌రాణి ప్రతినిధి కొన్ని ప్రత్యేకాధికారాలుండును ఈ ప్రతిపాదన అంగీకారయోగ్యంగాఉన్నట్లు ఇండోనీషియన్లు భావించితే, ఇందుకు సంబంధించిన వారలను ఇండోనీషియా తాత్కాలిక ప్రభుత్వము, డచ్ ప్రభుత్వము ప్రతినిధులు చర్చించెదరు అధికారం దఖలులో ఇండోనీషియా తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వంలో రిపబ్లికను వర్గంకూడా పాల్గొనలసిఉంటుంది

తమ ఈ ప్రతిపాదనను అంగీకరింపబడే పక్షంలో జనవరి 28 న భద్రతామండలి చేసిన నాలుగు అంశముల తీర్మానాన్ని హాలెండ్ తిరస్కరింపవలసిన అవసరం తీరిపోతుందని డచ్ అధికారవర్గాలవారు భావించుచున్నారు

భద్రతామండలి పథకాన్ని అలాంటించి, దానికి ప్రతిగా తమ పథకాన్ని ఆమోదింపవలపిందని, హాలెండ్ భద్రతామండలిని కోరవచ్చును

క్వొల్హాపూర్ మహారాజుకు 10 లక్షలు భరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 కొల్లాపూర్ మహారాజు తన సంస్థానమును బొంబాయి రాష్ట్రములో కలిపివేయుటకు సమ్మతించెనని, సాలుకు 10 లక్షల రూపాయలు ఆయన స్వేచ్ఛ వ్యయమునకుగాను నిర్ణయింపబడెనని, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్, ధాకూర్‌దాస్ భార్గవ ప్రశ్నకు సమాధానముగా ప్రకటించెను

స్విట్జర్లాండ్‌లో రష్యాకు స్థావరాలు?

నార్వేను రష్యాకోరనున్నదని సూచన

లండన, ఫిబ్రవరి 8 నార్వేతో చేసుకొనవడానికి రష్యా చేసిన సూచనపరించి, రష్యా, ఉత్తర అమెరికా మధ్యనున్న ఆర్కిటిక్‌లోని స్పిట్జ్‌బర్గెన్ ద్వీపాలలో రక్షణాశ్రయాలు ఇవ్వవలెనని రష్యా నార్వేను కోరవచ్చునని తెలియుచున్నది

నార్వేజియన్ స్వతంత్ర ప్రతిపత్తిగల 1920 నాటి సంధి ప్రకారం నార్వేజియన్ ద్వీపములలో సైన్యాన్ని స్థాపించుటకు వీలు లేదు ఈ సంధి మార్పుచేయడానికై అయిదు సంవత్సరాల క్రితం రష్యా ప్రయత్నించేసింది లో కూడా ఈ విషయంలో అభ్యర్థనను నార్వే నిరాకరించింది

ఈ సంధి పురాతన కాలానికి చెందినదని రష్యా ప్రచారం చేస్తున్నదని దీనిపై పంతకాలు చేసిన దేశాలు ఇండియా, బ్రిటన్, ఇతర నిచేశాలు సంయుక్త రాష్ట్రాలు డెన్మార్కు, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్, నెదర్లాండ్సు, స్వీడెనుల అంగీకారంతో ఈ ద్వీపాలలో సైన్యాలమంచడాన్ని నిషేధించే నియమం నూర్పుచేయబడినది

స్పిట్జ్‌బర్గెన్‌లో రష్యాకు కొంత మున్నది రెండువేలమంది రష్యన్ అక్కడి గనులలో పనిచేస్తున్నారు

గోవాలో పోర్చుగీస్ నియంతృత్వం

జాతీయ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 8 గోవా ప్రజను పోర్చుగీసు ప్రభుత్వం ఏ విధంగా అణగద్రొక్కుచున్నది, ప్రతిగ్రామంలో నీగ్రోసేనలను, యూరపియన్ సేనలను పెట్టి ప్రభుత్వం ఏ రీతి గాచిచున్న సభలుకూడా జరుగనీయకుండా వారించుచున్నదీ భారత ప్రభుత్వము వివరించుచు గోవా జాతీయ కాంగ్రెసు కార్యదర్శి జాజ్జివాడ్ వేళోళ ప్రకటన చేసెను

పోర్చుగీస్ ప్రభుత్వము తాను ఫాసిస్టు రచనలను ప్రచురించుచు, ప్రజల జాతీయ పత్రికలను, మానవ హక్కులను ప్రచారం చేసే రచనలను నిషేధించుచున్నదని కూడ అతడు ప్రకటించెను

ఇజ్రాయిల్‌తో సంధిసంప్రదింపులకు ట్రాన్స్‌జోర్డాన్ అంగీకారం

రోడ్స్, ఫిబ్రవరి 8 రోడ్స్‌దీవిలో, ఇజ్రాయిల్ ప్రభుత్వ ప్రతినిధులతో సంధి సంప్రదింపులు జరుపుటకు, ట్రాన్స్‌జోర్డాన్ అంగీకరించినది మిగతా అరబ్ రాజ్యములు గూడా, తన ఆహ్వానమును స్వీకరించి, యీ సంప్రదింపులలో పాల్గొనగలవని, పాలస్తీనా మధ్యవర్తి రాల్ఫ్ బంచ్ ఆశించుచున్నాడు

ఇజ్రాయిల్‌తో సంధి సంప్రదింపులకు సూత్రప్రాయముగా ట్రాన్స్‌జోర్డాన్ అంగీకరించినట్లు, యీరోజు అమ్మాన్‌లోనున్న మధ్యవర్తి ప్రతినిధికి తెలియచ్చబడెను లెబనాన్ గూడ త్వరలోనే, ట్రాన్స్‌జోర్డాన్ అడుగుజాడల నడుచుచునని నమ్మకముగా తెలియుచున్నది

ఇజ్రాయిల్‌తో సంధి సంప్రదింపులలో పాల్గొనవలసినదిగా ట్రాన్స్‌జోర్డాన్‌కు పంపిన లేఖ, మధ్యవర్తి ఒంక్ క్రితంవారం, అరబ్ రాజ్యములన్నింటికి ఆహ్వానము పంపెను

ఈలేఖలో సంధి సమాలోచనలు మిగిలినవారూ, ట్రాన్స్‌జోర్డాన్ ఇజ్రాయిల్ సంధి సంప్రదింపులకు ప్రారంభించెదని, ఇజ్రాయిల్ ప్రతినిధివర్గ నాయకుడు, ఇజ్రాయిల్ విదేశాంగశాఖ డైరక్టర్ జనరల్, అయిన డా॥ వాల్టర్ ఎయిర్, చెల్లడించెను

వసంత్ సోప్‌వర్క్సు లిమిటెడ్,
బోర్డు ఆఫ్ డైరెక్టర్లు
ప్రజలకును, వర్తకప్రముఖులకును సంతోషపూర్వకముగ
తెలియబరచునదేమన
మద్రాసుప్రభుత్వ పారిశ్రామిక, కార్మికశాఖామంత్రి
గౌ. శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు
ఈ నెల 11-వ తేదీ శుక్రవారం నాడు
విజయవాడలో
వసంత సోప్ ఫ్యాక్టరీ
ప్రారంభోత్సవము జరిపెదరు
వ్యాపార వివరములకు
వసంత్ సోప్‌వర్క్సు లిమిటెడ్,
337, తంబుచెట్టివీధి, మద్రాసు-1

రాత్రిళ్లు విమానటపా
మీ ఉత్తరములు
మణియార్డర్లు
పార్శెల్లు
(వీ పి లు సహా)
బొంబాయి-కలకత్తా-ఢిల్లీ-మదరాసు-నాగపూరులలో
మరునాటి ఉదయం
మామూలు అదనపుఛార్జికి (పార్శెల్లకు తప్ప) డెలివరీ చేయును
పార్శెల్లకు ప్రత్యేకరేట్లు
పోస్టాఫీసువద్ద విచారించండి
ఇండియన్ పోస్టుస్&టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటు వారిచే ప్రకటింపబడినది.

గంటల పంచాంగం

నిర్వధాతి సం॥మాఘ శు॥ ద్వాదశి
1949 సం॥ ఫిబ్రవరి 10 గురువారం
శు॥ద్వాదశి రా॥11-48ఆర్ద్రి సా॥7 21వర్జ్యం
తె 6-80 కు
శు॥త్రయో॥ఫిబ్రవరి 11శుక్రవారం
శు॥త్రయోదశి రా॥9-8పున సా 5-25వర్జ్యం
రా 12-49 ల 2-16 కు

ఆంధ్రపత్రిక
నిర్వధాతి సం॥మాఘ శు॥ ద్వాదశి
గురువారం

బ్యాంకుల చట్టసవరణ

దేశ ఆర్థిక జీవితమునందు బ్యాంకులకుగల స్థానము అత్యంత ప్రధానమైనదను విషయములో భిన్నాభిప్రాయములేదు అంతటి ప్రాధాన్యతగల సంస్థలు సక్రమముగ, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు విధమున నిర్వహింపబడవలెనను విషయములో రెండుఅభిప్రాయములకు అవకాశములేదు ఆ నిర్వహణ ఎట్లు జరుగవలెను? ఆ పనిని ఎవరు నిర్వహింపవలెను? ఈ తెండుప్రశ్నలకు మాత్రము అనేక సమాధానములు రాగలవు భారత అధినివేశ శాసనసభయందు బ్యాంకింగ్ చట్టసవరణబిల్లుపై మున్నటిదినము టి. టి కృష్ణమాచారి, ప్రొఫెసర్ కె టి షా, బి దాస్‌గార్లు చేసిన విమర్శలు స్థూలముగ ఈ విషయమును ధృవపరుచుచున్నది.

బ్యాంకింగ్ చట్టసవరణ అవసరమను విషయములో వీరు ముగ్గురు, ఇంకఎందరు అధినివేశ శాసనసభలో ఈ బిల్లుపై ప్రసంగించు సభ్యులు కూడ ఆర్థిక సభ్యునితో ఏకీభవింతురు బిల్లు లక్ష్యించిన సంస్కరణలు అత్యల్పములని కె టి షాగారు విమర్శించిరి ఇతర దేశములందు స్థాపింపబడి, ఈ దేశమున వ్యాపారము చేయు బ్యాంకులకు కూడ ఈ బిల్లు వర్తింపవలెనను వీరి సూచన బేసబబుగ నున్నదనుటకు వీలులేదు ఇంపీరియల్ బ్యాంకును కూడ జాతీయముచేయవలెనని సభ్యులు, చేసిన హెచ్చరికలు అప్రస్తుతమని చెప్పుటకు వీలులేదు వెనుకటి ఆర్థికమంత్రి శ్రీ షణ్ముఖం చెట్టి గారే ఇంపీరియల్ బ్యాంకునుకూడ జాతీయముచేయుటకు ప్రభుత్వము తీర్మానించుకొనెనని వెల్లడించిరి

కనుక అసలుసూత్రమునకు సంబంధించినంతవరకు అటు ప్రభుత్వమునకును, ఇటు ప్రజాప్రతినిధులకును అభిప్రాయభేదములు లేవు అట్టి చర్యతీసుకొనుటకు ఏ అనుకూల పరిస్థితులు అను విషయమును నిర్ణయించుటలో ప్రభుత్వమునకు కొంత స్వాతంత్ర్యము ఉండవలసినదే ఆనిర్ణయము అమలునకు వచ్చులోపున కాలమును బట్టి ఆ సంస్థ నిర్వహణపద్ధతులను మార్చి, ఇప్పటి నిర్వహణ విధానమువలన రాగలనష్టములను సాధ్యమైనంతవరకు తగ్గించుట యవసరము ఈ బిల్లు అంతమాత్రము కూడ చేయుటలేద

బ్యాంకులకు సంబంధించినంతవరకు ఆర్థిక లావాదేవీలు జరుపుచున్నతులు, వాటాదారులకు చెల్లించు డివిడెండు మొదలైన వాటికంటె, అసలు బ్యాంకు లక్ష్యము, ఆ లక్ష్య సాధనకు అనుసరింపబడుచున్న విధానములు ప్రధానము బ్యాంకింగ్ విధానమే పూర్తిగ మార్పుచెందవలెనన ప్రొఫెసర్ కె టి షా వాదించుటకు ఇదే కారణము వ్యక్తులు జరుపు వడ్డీవ్యాపారమునకు కూడ ఇది వర్తింపవలెనని వారు చేసిన సూచన హర్షింపతగినదే గాని, గ్రామసీమలో బ్యాంకులు విరివిగ ఏర్పడి, ఆ బ్యాంకులు సామాన్య ప్రజలకు తేలిక షరతులపై, "డొంక తిరుగుడు" విధానమునగాక, అప్పులు ఇవ్వకలుగువరకు ఇట్టి సంస్కరణను అమలుజరుపుట సాధ్యముగాదు ప్రతిక్రియ లాలోచింపక, ఇట్టి క్రియలు జరిగిన వ్యావసాయక జీవితము స్తంభించిపోగలదు

అట్లె బ్యాంకు డివిడెండ్లను పరిమితముచేయుటవలన, వాటాదారులు ఉత్సాహము చూపక, తమ ధనమును ఇతరపరిశ్రమలపెట్టుబడికి గాని, స్వంతముగ వడ్డీవ్యాపారము సాగించుటకు గాని వినియోగింపవచ్చును డివిడెండ్ల మొత్తమును పరిమితము చేయుట ద్రవ్యోల్బణ ప్రమాదముల తగ్గించుటెట్లగునో ఈ సందర్భమున గాని, డివిడెండ్లను పరిమితము చేయు బిల్లును ప్రతిపాదించు సందర్భమున గాని ఆర్థికమంత్రి విశదముచేసి యుండలేదు అధిక లాభాపేక్షతో నైన ధనికులు నేడు తమధనమును వాటాలలో వెచ్చించుచుండిరి ఇక మీదట ఆ ధనము వ్యక్తిగతమై ద్రవ్యోల్బణ ప్రమాదము నధికముచేయుటకే తోడ్పడును

బ్యాంకుల చట్టమును సవరించుటవలన జరుగవలసినది, ప్రభుత్వ మేర్పరచిన కార్పొరేషను వలన సహాయము లభింపక, ఋజువర్తనము కలిగి, వ్యాపారమును నిర్వహించు సంస్థలకు, అవసరమైనపుడు దీర్ఘకాలపు ఋణములు లభించుట కెటి షాగారుసూచించినట్లు భారతదేశమునకు బ్రిటిష్ పద్ధతిగాక, అమెరికా పద్ధతే ~~మన దేశమునకు~~ అవసరము అమెరికా దేశమందలి వ్యావసాయక బ్యాంకులు ఆ పరిశ్రమ అభివృద్ధికి, విస్తరణకు ఎంతగనో తోడ్పడినవి మన దేశమున వ్యవసాయదారులకు ఋణములు ఇచ్చిన బ్యాంకులు గత ఆర్థికమాంద్య కాలమున రైతుల విచ్ఛిత్తికి దారిచేసినవి అటుగాక బ్యాంకులు ప్రజావసరములను గుర్తించి వాటిని తీర్చుటకు సాధనలు కావలెను అందుకు బ్యాంకింగు విధానమే మార్పుచెందవలెను॥ ప్రస్తుతము వాటాదార్లు పెట్టుబడికి ఉన్న భద్రత డిపాజిటర్ల ధనమునకు ఉండుట లేదు అట్టి రక్షణను కల్పించుటకు ఈ బిల్లు కొంత వరకు ప్రయత్నించుచున్నది నేడు జరుగవలసినది ఇట్టి స్వల్పసంస్కరణలు గాక బ్యాంకింగ్ వ్యాపార సమగ్ర సంస్కరణ ఆర్థికమంత్రి ఈ కాలావసరమును గుర్తింపవలసియున్నది

పాకిస్థాన్ ప్రస్వదృష్టి

విగ్రహారాధన ఇస్లాం మతతత్వానికి విరుద్ధం అనే మహమ్మద్ ఘజ్నీ పనిపెట్టుకొని దేవాలయాలను, విగ్రహాలను సమూలంగా నాశనంచేసి ఉండవచ్చు కాని అందువల్ల ఇస్లాం మతానికి అదనంగా సంక్రమించిన ఘనత లేదు భారతదేశంలో ఇతర మతాలు రామరూపాలు లేకుండా పోలేదు, విగ్రహాలు నిర్మూలనమైనంత మాత్రాన యుగయుగాలుగ వస్తున్న ఆచారం అంతరించదని భారతదేశచరిత్ర స్పష్టం చేసినది ఘజ్నీ నిర్మూలించిన దేవాలయములు హిందూమత సుస్థిర నిర్మాణానికి దృఢమైన పునాదులనువేసినవి మహమ్మద్ ఘజ్నీ తిరిగి శాలేకపోయెను కాని ఆయన నాశనంచేసిన ప్రసిద్ధ దేవాలయాలు, విగ్రహాలు, వేనుకటి శిథిలములనుంచే ఉద్భవించినవి ఈ చారిత్రిక సత్యమును పాకిస్థాన్ అధికారులు గ్రహింపకపోవుటలో విచిత్రమేమీలేదు యథార్థ పరిస్థితులను, కళ్లకుకట్టినట్లు కన్పించుచూ ఉన్నసత్యములను వారు చూడకలిగిన భారతదేశంలో ఇంత జనసంహారం జరిగి ఉండేదే గాదు

గాంధిజీ విగ్రహంవద్ద మహాత్ముని ప్రథమవర్ధంతి సందర్భంలో తనభక్తి శ్రద్ధలను ప్రకటించుకొనడానికి అనుమతి నివ్వవలసిందిగా, కరాచీలోని భారత హైకమీషనరు పాకిస్థాన్ విదేశాంగ శాఖవారిని కోరితే, "గాంధినిగ్రహంవద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచడం విగ్రహారాధనకు చిహ్నం విగ్రహారాధన ఇస్లాం మతతత్వానికి విరుద్ధం కనుక మీ కోరికను మన్నింపజాలం" అని వారిచ్చిన సమాధానం ఘజ్నీ తత్వమును ప్రకటిస్తున్నదే గాని వారి ఇస్లాం సిద్ధాంత పరిజ్ఞానమును ప్రదర్శించడంలేదు ఇట్టి నిషేధాలవలన పాకిస్థాన్ అధికారులు మహాత్ముని దివ్యస్మృతిని చిన్నబుచ్చలేరు భారతీయులకు ఆయనపైగల భక్తి శ్రద్ధలను తగ్గింపలేరు తమ హ్రస్వదృష్టిని మాత్రం యావత్తు ప్రపంచానికీ చాటుకున్నారు

ఇట్టి నిషేధాలవల్ల తాము ఇస్లాం మతాన్ని రక్షించినామని, పాకిస్థాన్ ఇస్లాంమత సిద్ధాంతాలపై నిర్మిస్తున్నామని ప్రజలకు నచ్చచెప్ప కలిగినామని పాకిస్థాన్ అధికారులు భావిస్తుంటే అది కేవలం ఆత్మవంచనే అని చెప్పాలి బ్రిటికి ఉండగ పాకిస్థాన్ ప్రథమ గవర్నరు జనరల్ జిన్నాగారు, ఇప్పుడు ఆయన పదవి నధిష్ఠించిన ఖ్వాజా నజీముద్దీన్ గారు పాకిస్థాన్‌లో అల్పసంఖ్యాకులకు పూర్తి రక్షణ ఉండగలదనీ, వారి హక్కులకు భంగం కలుగదనీ ఉద్ఘాటిస్తూ వచ్చారు పాకిస్థాన్ విదేశాంగశాఖ చర్య ఈ హామీలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నది పాకిస్థాన్‌లో ఇస్లాంమత సిద్ధాంతాలను పాటించేవారికి తప్ప ఇతరులకు స్థానంలేదనే అభిప్రాయం సహేతుకమైనదే అని ఈ ఉత్తరువు ఋజువుచేస్తున్నది

వీరికంటె మతాభిమానం, మతోన్మాదం కలవారే భారత దేశంలో ముస్లిం సామ్రాజ్యాన్ని స్థాపింపకలిగినా సంరక్షించుకొనలేకపోయినారు ముస్లిం సంస్థానాలుగ నిలబెట్టవలెనని హైదరాబాదు, జునాఘడ్‌లో పాకిస్థాన్ చేసిన విశ్వప్రయత్నాలు విఫలమైనవి మతం జీవిత విధానానికి సంబంధించింది గాని పరిపాలనా విధానానికి సంబంధించింది కాదు, అని యూరపురాజ్యాలు స్పష్టం చేసినవి మతం పేరిట యుద్ధాలు జరిగినవి మతస్థులు మరణించిరే గాని ఏ మతమూ, మరోమతాన్ని జయించలేకపోయింది వీరికంటె బలవంతులు, శక్తివంతులు అయిన వారు సాధింపలేకపోయిన వాటిని తాము సాధింపకలుగుదుమని పాకిస్థాన్ అధికారులు భావించుట కేవలం భ్రమే'

'చైనా అధ్యక్షుని ప్రతినిధితో శాంతి సంప్రతింపులు జరపం'

కమ్యూనిస్టు స్పష్టీకరణ

షాంఘై, ఫిబ్రవరి 9 తాత్కాలిక అధ్యక్షుడు లీట్సుంగ్ జెన్ అంతరంగిక ప్రతినిధిగా ఉత్తర చైనాలోని పీకింగ్ నగరమునకు శాంతి దౌత్యముపై వచ్చుచున్న డా॥ కాంబీ కాను తాము సన్మానింపజాలమనీ, రాయబారములు జరిపేది లేదనీ చైనా కమ్యూనిస్టులు నేడు ప్రకటించిరి

డా॥ కాంబీకా "శాంతిస్థాపన" అను మారుపేరుతో అమెరికన్ ఆర్థికసామగ్రి "విక్రేత" అని కమ్యూనిస్టు రేడియో ఈ దూతకు అభివర్ణించెను ఎవరితరఫునప్రాతినిధ్యము వహించివచ్చినను ప్రభుత్వ దూతలతో సంప్రతించుటకు తాము చిరాకరించుచున్నట్లు గత రాత్రి కమ్యూనిస్టులు చేసిన ప్రకటన అనంతరం తిరిగి ఈ రాత్రి డా॥ కాంబీకాను గురించి ఈ విధమైన ప్రకటన వెలువడినది

షాంఘై ప్రజలతరఫున ఎవరైన స్వంత బాధ్యతపై శాంతి దూతలగ వచ్చినచోల సంప్రతించుటకు తాము సిద్ధముగ నున్నామని కమ్యూనిస్టులు ఇదే రేడియో ప్రకటనలో తెలిపిరి

ప్రజాప్రతినిధివర్గం శాంతిసంప్రతింపులకై పీకింగ్ నగరమునకు వచ్చు పక్షమున షాంఘైలోని బలీయమైన అజ్ఞాత కమ్యూనిస్టు సంఘములన్నియు బయటపడి షాంఘీపురపాలక వర్గము ప్రతిపాదించిన శాంతి సమావేశమున పాల్గొనుటకు వీలగును మొత్తం 12 రాష్ట్రములనుండి 600 మంది ప్రతినిధులు గురువారమునాడు ప్రారంభము కాబోవున్న ఈ సమావేశమునకు హాజరుకావచ్చు

శాంతిదౌత్య పరిస్థితి ఈ విధముగ నుండగా, ఉత్తరపు ఒడ్డునుండి యాంగ్ట్సే నదిని దాటుటకు కమ్యూనిస్టు చిన్న పంటలన్నిటినీ సమీకరించుచూ సర్వసన్నాహములు చేసుకొనుచున్నారు షాంఘైకు పైళ్ల దూరమునకు లోపుగనే యాంగ్ట్సే నది ఉత్తరపు ఒడ్డనవున్న కడపటి రక్షణస్థానములలో రెండిటిని ఖాళీచేసి రి యాంగ్ట్సే నది ముఖద్వారము దగ్గరున్న బలీయమైన రక్షణద్వీపము ట్సుంగ్ మింగ్‌ను ప్రభుత్వ సేనలు మరింత బలపరుచుకొన్నది

కమ్యూనిస్టుసేనలు యాంగ్ట్సే ఎగువ భాగమునవున్న ఇచాంగ్‌కు 30 మైళ్ళ దూరమునకు చేరినట్లు, ప్రభుత్వోద్యోగులు ఈ పట్టణమునుండి ఆదరాబాదరా ఖాళీచేయుచున్నటు తెలియుచున్నది

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయమున చైనా రాజధానిగావున్న చుంగింగులో చైనామంత్రివర్గ ప్రధాన సభ్యులలో ఒకడైన జనరల్ ఛాంగ్ చున్ మితి మంత్రులతో అవసర సమావేశము జరిపి, ప్రజాతంత్ర విధానమును స్థాపించినట్లు వార్తలు వచ్చుచున్నవి

చైనాకు అమెరికా సహాయం నిలుపుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 8 చైనాకు అమెరికా ఆర్థికసహాయం ప్రస్తుతానికి నిలిపివేయబడింది మార్షల్‌ప్రణాళిక పరిపాలకుడు పాల్ హాఫ్మన్ నేడు అమెరికా శాసనసభల దైనందిన వ్యవహారాల ఉపసంఘానికి అమెరికా ఆర్థిక సహకార విధానముల నివేదిక సమర్పించెను అందులో చైనాఉపసంహరించి మార్చిలో విధించకొన్న ప్రతిపాదనలు చేయవచ్చునని ఈయన సూచించాడ

తూర్పు పాకిస్థాన్ సరిహద్దు సంఘటనలు

పోలీసులకు కమ్యూనిస్టులకు సంఘర్షణ

మైమెన్‌సింగు (తూర్పు బెంగాల్) ఫిబ్రవరి 7 తూర్పు బెంగాల్ లోని ఈశాన్య సరిహద్దులో పాకిస్థాన్ పోలీసులు, పాకిస్థాన్ రక్షణ వాలంటీర్లు కలిసి కమ్యూనిస్టు దుండగులతో సంఘర్షించిరని, వలంటీర్ నాయకుడొకడు మరణించినని, మరికొందరు గాయపడిరని తెలియుచున్నది

తూర్పుబెంగాల్ ప్రభుత్వపు ధాన్యపు లెవీ పద్ధతిని విమర్శించుచు జనవరి 16న కమ్యూనిస్టులు గారో కొండలపై ఒక సభ జరిపి, తరువాత కేకలు వేసుకుంటూ ఊరేగింపుగా, బయలుదేరినరనీ, త్రోలో పోలీసులు, అన్సార్ వాలంటీరు కనపడగా వారితో తలపడిరనీ, పోలీసు కాల్పుల ఫలితంగా గాయపడిన అనేక మంది కమ్యూనిస్టులు తీసుకు రుంపలంపూరి పోయిరని, పోలీసు సూపరింటెండెంటు చెప్పుచున్నాడు

కాశ్మీర్ జనవాక్య నిర్వాహకుడు

కమీషన్ సూచించిన పేర్లలో ఇండియా పాకీస్థాన్‌ల కేదీ నచ్చలేదట

కరాచీ, ఫిబ్రవరి 8 కాశ్మీర్‌లో జనవాక్యనిర్ధారణ కార్యక్రమమును నిర్వహించుటకుగాను, ఐక్యరాజ్య సమితి కాశ్మీర్ కమీషన్ సూచించిన పేర్లజాబితాలో ఏఒక్క పేరు, పాకిస్థాన్, భారత ప్రభుత్వములకు నచ్చలేదనీ, నేడొక విశ్వసనీయమైన వర్గముద్వారా తెలియవచ్చెను

ఈ పేర్లజాబితాలో, అంతర్జాతీయ రంగమున ప్రసిద్ధికెక్కిన వారిపేరు లేదట

జనరల్ ఐసన్‌హోవర్ పేరు, ఉభయ అధినివేశములకు అంగీకారయోగ్యమైయుండెడిది కాని ఆయన పేరు, యీ జాబితాలో చేర్చబడలేదని, యీ వర్గము వారు తెల్పిరి.

పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడు, ఐక్యరాజ్య సమితి కాశ్మీర్ కమీషన్‌ను కలుసుకొని, 1947 ఆగస్టు 13 వ తేదీ తీర్మానమును పాకిస్థాన్ ప్రభుత్వము యెట్లు అన్వయించుకొనినదీ, వివరించెనని పాకిస్థాన్ ప్రభుత్వము నేడు ప్రకటించెను

పాకిస్థాన్ సేనలు, అజాద్ కాశ్మీర్ సేనలు, ప్రస్తుతం ఆక్రమించుకొని ఉన్న భూభాగములను, జనవాక్య నిర్ధారణ జరిగే వరకూ, అజాద్ కాశ్మీర్ ప్రభుత్వమే పరిపాలించవలెనని అంతియేగాని, జమ్మూ కాశ్మీర్ సంస్థాన ప్రభుత్వము పరిపాలించవీలులేదని, సర్ జఫ్రుల్లాఖాన్ కమీషన్ సభ్యులకు స్పష్టపరిచినట్లు, ఒక విశ్వసనీయమైన వర్గముద్వారా తెలియుచున్నది

యుద్ధవిరమణ ఒడంబడికలో ఒక క్లాజు ఉన్నది అది 'కాశ్మీర్ సమస్యకు శాంతి పరిష్కారము సాధ్యమయ్యేలాగా, పాకిస్థాన్ సేనలు ఖాళీచేసి దొలగిన భూభాగమును కమీషన్ అజమాయిషీ క్రింద స్థానిక అధికారులే పరిపాలించుకు' ఈ క్లాజుఎడ కమీషన్‌వారి ఉద్దేశమునకు పాకిస్థాన్ అన్వయముకు పొంతన కుదరలేదు

క్రితం రెండురోజులుగా, పాకిస్థాన్ విదేశాంగ మంత్రికి, కశ్మీర్‌లో కమీషన్ సభ్యులకు జరిగిన సమాలోచనలు, ఉభయ అధినివేశములు చేర్చాలు పెట్టుటకు వీలుగా యుద్ధవిరమణ సంధి ఒడంబడికను తయారుచేయుటకు ఉద్దేశింపబడినదని తెలియుచున్నది కమీషన్ సభ్యులు గురువారంనాడు ఢిల్లీకి రాగలరని అధికారికత్యా తెలియుచున్నది

డర్బను అల్లరుల విషయమై పండిత నెహ్రూ ప్రకటన

ద. ఆఫ్రికా శాసనసభలో డా॥ మలన్ వ్యాఖ్య

కేప్‌టౌన్, ఫిబ్రవరి 8 ఆఫ్రికానందలి భారతి శరణాగత శిబిరము నిర్వహణము విషయమై భారత ప్రధాని పండిత నెహ్రూగారు ఒక ప్రకటన గావించినట్లు పత్రికా వార్తలు తెలిపెను ఈ ప్రకటనపై నేడు ద ఆఫ్రికా ప్రధాని ప్రజాప్రతినిధిసభలో వ్యాఖ్యానించెను

ఒక ప్రశ్నకు సమాధానమొసంగుచు ఆయన యిట్లు చెప్పెను "ఈ వార్తలు ఎంతవరకు సత్యమో నేను చెప్పజాలను అవి నిజమని నేను ఊహించుచున్నాను పండిత నెహ్రూ ప్రకటనవల్ల భారతి శరణాగతులకు లభించిన సహాయములో విశేషభాగము ద ఆఫ్రికా భారతీయులనుండి వచ్చెనను భావము డర్బన్ సభ్యులకు ఇతర సభ్యులకును, ద ఆఫ్రికా ప్రజలకునుకలుగుచున్నది" ఆఫ్రికనులకును భారతీయులకును కొట్లాటలు ప్రారంభము కాగానే నేటాలు పరిపాలకులు వంటనే నేటాలకు తిరిగి వచ్చిరని, డర్బన్ మేయరుతో కలిసి తను చేయగలిగిన సహాయమంతయు చేసెనని డా॥ మలన్‌గారనిరి శరణాగతులకు ఆహారము, నీరు సప్లయి చేయుటకును, గాయపడిన వారిని ఆసుపత్రులకుపంపుటకును రాష్ట్రీయ ప్రభుత్వము చేయగలిగినం దంతయు చేసెననిరి వారిని ఆసుపత్రులకు పంపుటకు 5,200 పౌండ్లు ఖర్చయ్యెననిరి విశేష సహాయము రాష్ట్రీయ ప్రభుత్వమునుండి, డర్బను మునిసిపాలిటీనుండి లభించనప్పటికి ఆయన చెప్పుచు దానికి తోడు భారతి కార్యకులుకూడ కొంత సహాయము చేసిరనిరి

స్కాండినేవియా రక్షణ సమాఖ్యలో చేరుటకు స్వీడన్ నిరాకరణ

"135 ఏళ్లగా శాంతిని పాటిస్తున్న మేము ఇప్పుడు తద్భిన్నంగా ప్రవర్తించజాలము"

శాసనసభలో విదేశమంత్రి వివరణ

స్టాక్‌హోం, ఫిబ్రవరి 9 నార్వే, డెన్మార్కులతో జరుగు పరస్పర రక్షణ, ఒడంబడికలో తమదేశము ఎందుకు చేరలేక పోవుచున్నదీ వివరించుచూ స్వీడిష్ విదేశమంత్రి ఒస్టాన్ అండెన్ నేడు ఒక ప్రకటన చదివెను

"నార్వే స్వీడనుల మధ్యనున్న అభిప్రాయ భేదములను సమయింప జేయుట అసంభవమనిఇటీవల కారల్‌స్టాడ్, కోపెన్‌హెగెన్, ఆస్లో పట్టణములలో జరిగిన సంప్రతింపులు స్పష్టపరిచినవి," అని స్వీడన్ విదేశాంగమంత్రి అనుచున్నాడు

"స్కాండినేవియా రక్షణ ఒడంబడిక విషయమై ఒక నిర్ణయమునకు వచ్చుట అత్యావశ్యకమని నార్వే భావించినది ఈ మూడు రాజ్యములలో దేని దురాక్రమణ ప్రమాదమేర్పడినను మిగతా దేశములు వంటనే సైనిక సహాయము చేయవలెనను ప్రతిపాదనను అమోదించుటకు సిద్ధముగ నున్నదని ప్రకటించుటద్వారా స్వీడన్ పెద్ద బాధ్యతను కలిగించినది కాని, పరిస్థితిని పునరాలోచన చేసినమీదట, గత 135 సంవత్సరములనుండి శాంతియుతముగ ప్రవర్తించుచున్న స్వీడన్ ప్రస్తుతము నానుచున్న ప్రచ్ఛన్న యుద్ధమున వాలాలనట పాల్గొనవనిమాత్రం చెప్పదలచినట్లు స్వీడిష్ విదేశాంగమంత్రి ఎలివ శాసనసభలో ప్రకటించెను

"స్వీడిష్ భూభాగమును ఒక రాజ్యకూటమి మరొక రాజ్యకూటమికి ఆయుధకేంద్రముగ పాటించునట్లు అపోలాలు కలిగించు బాధ్యతలను వేటలేకపై వేసుకొనదలచదు, అట్టి అభిప్రాయమునకు అవకాశమిచ్చు ఒడంబడికలను వెటినీ చేసుకొనదలచలేదు," అనిహెడ అండెన్ అనెను

రీవా మహారాజు ఇంకా నిర్బంధంలోనే ఉంటాడు

అధినివేశ శాసనసభలో సర్దార్ పటేల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 రీవా మహారాజు, ఎంతకాలము నిర్బంధము నందుండుట అవసరమని భారత ప్రభుత్వమునకు తోచునో, అంతకాలపరకు, ఆయన నిర్బంధములోనే ఉండునని, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్, నేడు శాసనసభలో వెల్లడించెను

రష్యా కొత్తప్రతిపాదన

(1-వ పేజీ తరువాయి)

శాశ్వతసభ్యులు అయినందున 1949 మార్చి 1-వ తేదీలోపున భద్రతామండలికి నివేదింపలయును

అమెరికాప్రతినిధి వారెన్ ఆస్టిన్ ఈతీర్మానం చలగంగా ఉందనీ, అంతా పాతపదార్థాలు పాలిపాకమేననీ ఈ తీర్మానాన్ని ఎమర్శించారు ఈ మాటలంటూ ఆయనా, ఎన్నవారూ విరగబడి నవ్వనారంభించారు ఈతీర్మానంలోనిప్రతిపత్తి అంశేమిమీదా సోవియట్‌రష్యా ప్రతిపాదనలను ఇవివరలోనే భద్రతామండలి అత్యధిక మెజారిటీతో తిరస్కరించిందని ఆస్టిన్ అన్నాడు "రాజ్యముల కూటములు" అన్న రష్యా తీర్మానంలోని మాటలను పురస్కరించుకొని ఆస్టిన్ "సోవియట్ ప్రతినిధి అట్లాంటిక్ ఒడంబడికను మనస్సులో పెట్టుకునే మాటలు అని ఉంటే జనవరి 21న అమెరికా ప్రభుత్వ కార్యదర్శి ఈ విషయమై చేసిన ప్రకటనను పునరుద్ఘాటించవలసియుంటే నేను చేయకలిగించేమీ లేదు రాజ్యాజ్యసమితి సూత్రాలకి అనుగుణంగానే ఉంది ఈ ఒడంబడిక ఈ తీర్మానాలను అమలు చేయగలనిఉన్నది రష్యాయే తనఆయుధ, సైనికబలమునకు సంబంధించిన వివరములు తెలుపవలసి యున్నది"

బ్రిటిష్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కాడ్గన్‌మండలి తిరస్కరించిన ప్రతిపాదనలను పునః ప్రతిపాదించే అలవాటును నిరసించారు ఆయన బలంతో మూడవవంతు తగ్గింపబడాలనే ప్రతిపాదనను సర్వసభ్య సమావేశం వారిస్‌లో తిరస్కరించిందని కాడ్గన్ జ్ఞాపకం చేశారు ఈ తీర్మానం వ్రాతప్రతి సభ్యులెవరి దగ్గరా లేనందుల్ల తీర్మానాన్ని సమావేశాన్ని గురించి వేశారు

రాజపుత్ర సంస్థానాల ఏకీకరణం

ఢిల్లీలో సంస్థానాధిపతుల సమావేశాలు

జయపూరు ఫిబ్రవరి 8 రాజపుత్ర సంస్థానములను ఏకీకరించుటకు జరిగే చర్చలు అంతమదశకు వచ్చినవని, ముఖ్య వివాదాంశములన్నీ పరిష్కార మగుటచే, చర్చలు జయప్రదంగావచ్చునని తెలియుచున్నది.

రాజపుత్ర సంస్థానాధీశ్వరులు ఈ వారంలో ఢిల్లీలో జరిగే సమావేశాలలో ఏకీకరణ ప్రతిపాదనలకు తమ అంగీకారమును తెలిపెదరని భావింపబడుచున్నది. జయపూరు ప్రధాని పండిత్ హీరాలాల్ శాస్త్రి నేడు ఢిల్లీవెళ్లెను దివాన్ వి టి కృష్ణమాచారితో మహారాజా కూడ ఢిల్లీ వెళ్లును

రాజపుత్ర కాంగ్రెసు కమిటీ కేలు ఢిల్లీలో సమావేశమగుచున్నది

జగ్గయ్యపేటలో 11 మంది కమ్యూనిస్టుల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 9 స్పెషల్ డెప్యూటీ పోలీసు సూపర్నెంటు ఎం ఎల్, థామస్‌గారు ఫిబ్రవరి 8న జగ్గయ్యపేటపై దాడిచేసి 11 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేసినారని తెలియుచున్నది ఈ కమ్యూనిస్టులలో కొందరు విద్యార్థులు, ముగ్గురు సంస్థాన కమ్యూనిస్టులు గలరు అరెస్టు చేయబడినవారిని రిమాండులో నుంచుటకు మునగాల తీసుకొని వెళ్లిరి

ఇరంగలు సెంట్రల్ జైలులోనికొంతమంది కమ్యూనిస్టులు తప్పించుకొని పారిపోవుటకు ప్రయత్నించినారనీ, కాని కాపలాలోనున్న ప్రత్యేక పోలీసులు సమయానికి కాల్పులు జరుపుటచే అప్రయత్నం కానసాగలేదనీ యిర్కడకు వార్తలు వచ్చినవి

స్వామిజీ ప్రాయోపవేశం

మదరాసు, ఫిబ్రవరి 9 ఉపవసించుచున్న స్వామి సత్యానంద సరస్వతిగారు నిన్న కాషాయవస్త్రం వేసికొని పట్టి పొనిక్రింద ఎండలోపు నుండగా, సాయంకాలాలో పని వారువచ్చి పెద్ద పందిరివేసిరి తొలిరోజు కాస్త వేడిమి ఓర్చిరు ఒకసారి లైసెన్సు చూపలేదను కారణమున పందిరి పీకింపనున్నారు మేయరు పంపిన పనివారు యిదివరకున్న పెద్ద పందిర వేసిరి

రాజాజీని చూచి చ్చిన శాసనసభ్యుడొకడు నిన్న స్వామిజీని ఉపవాసము మానవలెనని గవర్నరు జనరలు కోరుచున్నారని తెలుపగ "నా బంధ్లో ప్రాణమున్నంతవరకు ప్రజల హక్కులు యీ బిల్లు రూపమున మాట్టుపరుగకుండా పనుల, రాజాజీని చూచుటకు నాకన్నీంతరంలేదు కాని వారి సలహా అంగీకరింపజాలను అని జవాబు చెప్పెను

స్వామిజీ ప్రక్కనే వర్ణమవరం ఉపవాసంచేయ నిశ్చయించిన మేరా స్వాము, సత్యానంద సరస్వతిగారు వలదన్నంగున పడిలేచి తిరువళిక్కణి పరుచుతీరాన ఉపవసించుచున్నారు పౌర్ణమి నాడు సముద్రంలో స్నానంచేసి, తనదీక్షను పోతానని చెప్పెను

కంట్రాక్టరు ఉపవాసం

కోట ఎదుగనే వరోకచోట 29 దినములుండి, ఉపవసించుచుండిన కంట్రాక్టరు రామయ్యనాడాయు, విద్యామంత్రి మాధవమీనవుగారి గదిలో మంగళవారాగను ఇకను యుద్ధసమయంలో ఉల్లిపాయల సప్లయి కంట్రాక్టుచేసిన డబ్బు కొన్నివేలు రానందున ఉపవసించెను. ఆ విషయమేదో విచారింతునని మంత్రిగారు హామీ ఇచ్చినందున ఉపవాసం మానెను

హిందూ ధర్మాదాయాల బిల్లుకి నిరసనం తెల్పుచు ప్రాయోపవేశం జరుపుచున్న స్వామి సత్యానంద సరస్వతిగారిని శ్రీ అన్నామలై పిళ్ళాగారు నేడుకూడ దర్శించి బిల్లు వాయిదా వేయు విషయమున రాజీ ఏర్పాటు జరుగుచున్నదని తెలియుచున్నది ఉపవాసంలో గా ఉపవసిగుచూ ఉపవసింప

బ్యాంకింగ్ చట్ట సవరణ

సెలక్టుకమిటీ సవరించిన విధంగా కొత్త ప్రతిపాదన

అధినివేశ శాసనసభలో అధికార బిల్లులపై చర్చలు

ఢిల్లీ, ఫిబ్రవరి 8 ఈదినం, అధినివేశ శాసనసభలో, వాణిజ్యమంత్రి కె. సి. నియోగీగారు ప్రతిపాదించిన రక్షణ సుంకముల సవరణ శాసనము ఆమోదింపబడినది

ఈ శాసనముపై మాటామాటా ఆనంకేయనం అయ్యంగారూ, "పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ గారలు 'టారిఫ్ బోర్డు సలహాలపై ప్రభుత్వము తొట్టి నిర్ణయములు చేయదలచి యున్నదా, వాణిజ్య మండలి స్థాయీసంఘముయొక్క సలహాలను కూడ అంగీకరింపవలసియున్నది' అనినూచించిరి చర్చకు సమాధాని మిచ్చుచూ కె. సి. నియోగీ, 'టారిఫ్ బోర్డువారు రక్షణసుంకముల యావశ్యకతను పరిశీలించునపుడు దానిని కేంద్ర వాణిజ్యశాఖామంత్రిత్వ మొక్కటే పరిశీలించుటయేగాక ఇందుపై రాష్ట్రవాణిజ్య మంత్రిత్వములన్నిటిసలహా సంపత్తునూకూడా సేకరింపబడి ఇట్టి నిర్ణయము చేయబడినది ఇట్టి విషయములో కేవలము కేంద్రవాణిజ్యశాఖకు ఉపాంగముగా పనిచేయుచున్న వాణిజ్య మండలి స్థాయీసంఘముయొక్క సలహాలను కూడ అంగీకరింపవలసియున్నది' అనినూచించిరి చర్చకు సమాధాని మిచ్చుచూ కె. సి. నియోగీ, 'టారిఫ్ బోర్డువారు రక్షణసుంకముల యావశ్యకతను పరిశీలించునపుడు దానిని కేంద్ర వాణిజ్యశాఖామంత్రిత్వ మొక్కటే పరిశీలించుటయేగాక ఇందుపై రాష్ట్రవాణిజ్య మంత్రిత్వములన్నిటిసలహా సంపత్తునూకూడా సేకరింపబడి ఇట్టి నిర్ణయము చేయబడినది ఇట్టి విషయములో కేవలము కేంద్రవాణిజ్యశాఖకు ఉపాంగముగా పనిచేయుచున్న వాణిజ్య మండలి స్థాయీసంఘముతో సహా చేయుట అవసరమని నేను తలంపను' అనిరి

తరువాత సర్దార్ పటేలుగారు ప్రతిపాదించిన, 'హామీ పత్రము కంట్రోలు, ట్రాన్సపర్లు, నకలు పత్రముల జారీచేయుట మొదలు విషయములపు సంబంధించి 'హామీ పత్రముల' బిల్లును శాసనసభ ఆమోదించినది

లోగడ హైదరాబాదు మంత్రివర్గము 20 కోటి రూపాయలను, పాకిస్థాన్ ప్రభుత్వమునకు అన్యాక్రాంతము చేయుటకుగాను, 'హామీ'లను ట్రాన్సఫరు చేసిన సందర్భమున భారత ప్రభుత్వము, 1949 డిశంబరు 31 వ తేదిన ప్రకటించిన అర్డినెన్సును ఈ బిల్లు రద్దుచేయుచున్నది దానిస్థానే ఇకపై యీ చట్టము అమలులోనికి రాగలదు

ఈ బిల్లును ప్రవేశపెట్టుచూ సర్దార్ పటేలు ఇట్లు ప్రసంగించిరి

"లోగడ, హైదరాబాదు ప్రభుత్వము యథాతథపు టొడంబడికను భగ్నపరచి, హైదరాబాదుకు సంబంధించిన, 20 కోట్ల రూపాయల విలువగల హామీపత్రములను పాకిస్థాన్ ప్రభుత్వమునకు ట్రాన్సఫరుచేసి అన్యాక్రాంతము చేయజూచినది ఇందుకు భారత ప్రభుత్వము ఆక్షేపణ తెలుపగా, హైదరాబాదు ప్రధాని పాకిస్థాను ప్రభుత్వ ము నుండి హామీ పత్రములను తొలగించి రూపమునకు మార్చ కూడదని కోరినాడు కాని యింతకంతకు మొత్తమును కరెన్సీగా మార్చవలసినదిగా రిజర్వుబ్యాంకుకు ఒక అర్జీ దాఖలు చేయబడినది ఈహామీలతో హైదరాబాదు ప్రభుత్వము విదేశములయందు యెట్లయిన ఆయుధసామగ్రిని కొనవలెనని అనేక తంటాలు పడుచున్నదని భారత ప్రభుత్వమునకు, కొదవటకు వీలులేని ప్రత్యక్షప్రమాణములు లభించినవి ఆస్థితిలో హైదరాబాదు మంచి చెడులను, భారతదేశపు మంచి చెడులనూ, అలోచించి, ఇట్టి ట్రాన్సఫర్లు చెల్లవని భారత ప్రభుత్వమొక శాసనము 1948 జూలై మాసములో ప్రకటించియున్నది

కడచిన నవంబరు మాసములో హైదరాబాదు నైజాము 'ఇట్టి ట్రాన్సఫర్లు చేయుటకు ఆ ప్రభుత్వమునకు ఎట్టి హక్కులూ లేవనీ, ప్రకటించుచూ, ఆ ట్రాన్సఫర్లను రద్దుపరుంచి తిరిగి ఆ హామీ పత్రములకు నకలుపత్రమును ఇప్పింపవలసినదిగా అర్జీ దాఖలు చేసియున్నారు' నిరి

ఈ బిల్లును ప్రతిఘటించుచూ, మౌలానా హజరత్ మోహానీ "అక్రమమైన న్యాయమున, శాసనబద్ధముచేసి క్రమమైనదనిగా పరిణమింపజేయుట ఈ చట్టము ఉద్దేశమని ప్రతిపాదించు వారి అభిమతమైనది ఇట్టి చట్టము నంగీకరించి భారత ప్రభుత్వము వారసత్వమైన అనాచారమునకు దారి తీయుచున్నది అట్టి ట్రాన్సఫరు చేయుట హైదరాబాదుప్రభుత్వము సర్వ హక్కు గలిగి యుండెనని బ్యాంకువారు కూడ నాడు దాని క్షేపణలనూ తెల్పియుండెదరు నైజాము నేడు చేయు పంగడలను ఈ ప్రభుత్వము దు" అని ప్రసంగించెను

శ్రీ సేఠ్ గోవిందదాస్, ఇట్టి నసభకు ప్రతిపాదించినసంకలుగు అ సందించుచూ ఇట్లు

హామీ పత్రముల ట్రాన్సఫర్లపై అట్టి కంట్రోలును అమలు జరపియుండని యెడల దేశము పెద్ద మొత్తమును నష్టపడియుండెడిది 'న్యాయాన్యాయ విచక్షణ లేక ఈ సభ యిష్టమువచ్చిన చట్టము చేయరు చేయుచున్నదని, మౌలానా హజరత్ మోహానీ ఈ సభవారి నందరి అగౌరవ పరచి యున్నారు ఈ వాక్యమును ఆయన నెంచనే ఉపసంహరించుకొనవలయును, లేదా ఆయనను ఈ సభనుండి బయటికి దారి చూపింపవలయును" అని కోరికి

అధ్యక్షులు శోక్యము కలించుకొని, ఇట్టి అనవసర వాగ్వాదముతో కాలము వృథా పుచ్చక సభ్యులు కార్యోన్ముఖులు కావలెనని హెచ్చరించిరి

చర్చకు సమాధానము చెప్పుచూ సర్దార్ పటేలు "ఈబిల్లును శాసనసభ యెదుటికి తేవలసిన, హైదరాబాదు, భారతప్రభుత్వములమధ్య నాకుగల బాధ్యతలను సక్రమము నిర్వర్తించిన వాడనైయుండెడివాడను కాను" అనిరి ఈ బిల్లు శాసనభ ఆమోదించినది

పౌరబుణచట్టం

దీనితరువాత, 1944 పౌరబుణచట్టమును సవరణచేయుచూ ఆర్థికమంత్రి జాన్ మత్తయ్ ప్రతిపాదించినబిల్లును సభవారు ఆమోదించిరి ఈ బిల్లును ప్రవేశపెట్టుచూ ఆర్థికమంత్రి యిట్లు ప్రసంగించిరి

"1944 పౌర బుణ విమోచనాచట్టము, కేంద్రమునకే గాక రాష్ట్రములయందు సహితము పౌర బుణముల విషయమున ఒక సమగ్రమైన శాసనమును అమలుపరచుటకు అభిలషించియున్నది కాని రాజ్యాంగ చట్టము ననుసరించి, రాష్ట్రములయందలి వ్యవహారములకు రాష్ట్రములే చూచుకొనవలసియున్నది ఈ కారణముగా ఆ చట్టము దేశమునందలి ఆర్థికరంగమున అనేక అంతరాయములకు కారణభూతముగా నున్నది రాష్ట్రములయందునూ, కేంద్రమునందునూ కూడ పౌరబుణముల విషయమున ఒక సమన్వయ విధానము నమలుపరుపగల అధికారము ఒక్క రిజర్వుబ్యాంకు కేయున్నది ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వములకూడ తెలుపబడినది రాష్ట్ర ప్రభుత్వములు సహితము కేంద్ర ప్రభుత్వ మిట్టి శాసనము నమలుపరచుట నామోదించి, అంగీకరించవలసిన తీర్మానములను ఆయారాష్ట్ర శాసనసభలు ఆమోదించియున్నవి" అనిరి

ఇందుపై ప్రొఫెసర్ యన్ జి రంగాగారు ప్రసంగించుచూ, "ఈపద్ధతిని, కేంద్రప్రభుత్వ అధికారము చేపట్టి, రాష్ట్రప్రభుత్వమును, తన చెప్పుచేతలలో నడించుటకు ప్రారంభించిన యెడల, ఆయారాష్ట్ర ప్రభుత్వములు, పురపాలక సంఘములు లేకుండ స్థానిక సంఘములు కంటెనూ అధ్వాన్నస్థితికి రాగలవు అట్టి దుస్థితి యేర్పడినచో ఆయారాష్ట్రశాసన సభలు యేవిధమైన ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కార్యక్రమములనూ నిర్వహించలేక అసమర్థములై పోగలవు ఈ బిల్లుపై ప్రవేశపెట్టబడిన, కేంద్ర ప్రభుత్వమునకు, రాష్ట్రప్రభుత్వాధికారములను ఆ విధముగా సంచితపరచుటకు అభిప్రాయ మేదియూ లేదని హామీ కావలసియున్న' దనిరి

చర్చకు సమాధాన మిచ్చుచూ జాన్ మత్తయ్, "రాష్ట్రప్రభుత్వాధికారములను ఆ విధముగా కుంచింపరుపవలయునను అభిప్రాయము కేంద్రప్రభుత్వమునకు ఈ మాత్రమైనను లేదు" అని రంగాగారి హామీనిచ్చిరి

బ్యాంకింగ్ కంపెనీల చట్ట సవరణ

తరువాత, ఆర్థికమంత్రి, బ్యాంకింగ్ కంపెనీల సవరణ చట్టమును ప్రతిపాదించుచూ ఇట్లు ప్రసంగించిరి ఇందుపై సెలెక్టు కమిటీవారు సూచించిన వివిధ సవరణలను గూర్చి వారు వివరించిరి

"అసలు 'బ్యాంకింగ్ కంపెనీ' అన్న దాని నిర్వచనమునుగూర్చి అనేక వాదప్రతివాదములున్నవి కేవలము, అడిగినప్పుడు తిరిగి ఇచ్చివేయు పద్ధతిని డిపాజిట్లను సేకరించు వ్యాపార సంస్థల కూడ యీ బిల్లునందు చేర్చవచ్చునా లేదా యని ఒక శంకయున్నది కాని కొన్నితావు లందు ఇట్టి డిపాజిట్లను వ్యాపారములకునూ, పరిశ్రమలకునూ పెట్టుబడులుగా వినియోగించు ఆచారముకూడ నున్నది ఈ కారణముగా సెలెక్టుకమిటీవారు, వ్యాపారాభివృద్ధికిని పారిశ్రామికాభివృద్ధినీ పెట్టుబడులు పెట్టుటకుగాను డిపాజిట్లను సేకరించు వ్యాపార సంస్థలను బ్యాంకింగ్ కంపెనీల చట్టము నుండి తొలగింపవలయునని సూచించియున్నారు అటేఉద్దేశముతో ఈబిల్లును ప్రవేశపెట్టుచున్నాను' అనిరి

బ్యాంకింగ్ కంపెనీల, ఉద్యోగుల నిచ్చు విషయమునుగూర్చి ప్రసంగించుచూ పూర్వపు బిల్లులో మరియొక కంపెనీలో పని చేయుచున్నవారికిగాని, మరియొక వృత్తిలో నున్నవారికిగాని ఈ కంపెనీలు ఉద్యోగము నివ్వరాదని యున్నది ఈ నిబంధన లన కొన్ని చిక్కు లేర్పడుచున్నవి ఉదాహరణకు, న్యాయవాదిని సలహాదారుగా అంగీకరించుటకుకూడ వీలు లేకున్నది ఈ నిబంధన, దైనందిన కార్యక్రమమును నిర్వర్తించు ఉద్యోగస్థులకు మాత్రమే వర్తించవలెనని సెలెక్టు కమిటీవారు సూచించియున్నారు

"కాంట్రాక్టును పునరుద్ధరించు విషయమున మరియొక నిబంధన యున్నది ఆ నిబంధనయందు, బ్యాంకు కార్యక్రమ నిర్వహణకు యోగ్యమైన కంట్రాక్టును అయిదు సంవత్సరములకుమించి పునరుద్ధరింపవలసివచ్చినప్పుడు, వాటా దారుల యంగీకారము కావలయునని శాసింపబడియున్నది దీనివలన వోట్లు కావాలంగోరు అవకాశమేర్పడి కంపెనీ పరిపాలన అనర్థదాయకముగా పరిణమించుచున్నది అందుచే ఈ నిబంధనను తొలగించి, అట్టి అధికారము డైరెక్టర్లకే కలగజేయుట సరియైనదని అభిమతమై యున్నది

"ఇక, క్రొత్త కంపెనీలు లాభాలు పంచిపెట్టు విషయమున, నూటికి తొమ్మిది రూపాయలకు మించి లాభములు పంచకూడదని మిరియొక నిబంధన యున్నది దీని వలన పాతకంపెనీలతో క్రొత్తకంపెనీలు పోటీచేసి నిలువలేనిస్థితి వచ్చుటయే గాక, పరి క్రొత్త వ్యాపార రంగము తెలియెత్తు అవకాశము కూడ నశించినది అందుచే యీ నిబంధన తొలగింపవలచున్నది ప్రభుత్వము లాభములు పంపకము పరిమితము చేయదలచినచో అన్ని వ్యాపార సంస్థలకునూ ఒకే సమన్వయ విధానమును అమలుపరుపవలసియున్నది

"బ్యాంకింగ్ కంపెనీలు వ్యాపార పారిశ్రామిక సంస్థల వాటాపత్రము హామీలపై అప్పులిచ్చునప్పుడు, ఆ యా కంపెనీల కున్న వాటాల మొత్తముపై, నూటికి 20 రూపాయలకు మించి అప్పులివ్వరాదని యున్న నిబంధన తొలగింపబడుచున్నది సరళంగా నూటికి 40 రూపాయలకు పెంచబడినది ఈ నిబంధనను మొత్తముగా ఎత్తివేయుటకు మాత్రము వీలులేదు కారణమేమనగా దేశమునందలి పరిశ్రమలన్నియూ యీ కంపెనీల అధిపత్యములోనికి పడిపోవు ప్రమాదమున్నది అట్టి అవధరణము లోగడ అనేకమున్నవి

"మెంబరుబిల్లులో, బ్యాంకు డైరెక్టర్లలో ఎరి ఆధిక్యతను నిర్వహింపబడుచున్నదనూ అట్టి పద్ధతి సంస్థకు అప్పులీయగూడదని ఒక నిబంధన యున్నది ఆనిబంధన వలన, సమర్థులైన వారు బ్యాంకుడైరెక్టర్లుగా వచ్చుట నంగీకరించు అవకాశము కొలుచుండుటచే ఆ నిబంధన సరళాల్లులో ఎత్తివేయబడుచున్నది

"జాయింటుబ్యాంకు ఎకౌంటు యీ కంపెనీ కార్యకలాపములను పరిశీలింపవలయునని మరియొక నిబంధనయున్నది ప్రస్తుతము ఉద్యోగుల అభావము విక్కట్టముగా నుండుటచే ఇట్టిది అసంధవమగుచున్నది అందుచే ఈ నిబంధన 'అవసరమని తోచినచో' అని మార్చబడుచున్నది' అని చెప్పుచూ ఈ సవరణ శాసనము అంగీకరింపవలసినదిగా సభవారిని కోరిరి ఈ బిల్లును టి టి కృష్ణమాచార్యులు గారు, కె టి షాగారును తీవ్రముగ ప్రతిపాదించుచూ ప్రసంగించిరి చర్చ చేపటికి వాయిదా వేయబడినది

రైల్వే, తపాలా ఉద్యోగులసమ్మె ప్రమాదం

విషమ పరిస్థితుల నెదుర్కొనుటకుప్రభుత్వసన్నాహాలు

రైల్వే, తంతి తపాలా శాఖోద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చుటకు ప్రభుత్వము ఒక చెంప ప్రయత్నిస్తునే ఉన్నప్పటికి, ఒకవేళ సమాధానపరుచుకొనవారు తాము చెప్పించిన్నట్లుగా సమ్మెజరిపే పక్షములో ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోగలదనుక అట్టి పరిస్థితుల నెదుర్కొనుటకై మరొక చెంప తీవ్ర సన్నాహాలు జరుపుతునే ఉన్నది అవసర పరిస్థితుల్లో కొత్త పనివారిని నియమించుటమేగాక, కేంద్ర తమర్గ లాభాలనే చూచుకొని ఇతర ప్రజలకు కష్టం కలిగిస్తే ఆ ప్రభుత్వోద్యోగులను నేరస్తులుగా భావించి శిక్షించవలెనా కూడా ప్రభుత్వానికి సూచింపబడుతున్నది సమ్మెదారులను డిస్మిస్ చేయటం, వారు ప్రస్తుతం అనుభవిస్తున్న ప్రత్యేక సౌకర్యాలన్నిటినీ - ధాన్యపు భత్యము ఇంటి సౌకర్యములు మొదలు - తొలగించటం, మొదలైన విధంగా శిక్షించ లెవని సూచింపబడినది

రైల్వే, తపాలా సమ్మెలు జరుగునప్పుడు సర్వ కార్యక్రమమూ స్తంభించిపోగలు కనుక అప్పుడు ప్రభుత్వం జాతీయ ప్రమాద పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించి సర్వాధికారములనూ కేంద్ర ప్రభుత్వమే చేలాయించవలెనని సూచన ప్రతిపాదించబడినది దీని లన ప్రభుత్వం అన్ని పరిస్థితులనూ ఎదుర్కొన కలుగుతుందని చెప్పబడినది ఈ సూచన లన్నిటినీఉన్నత ప్రభుత్వవర్గాలు శ్రద్ధగా ఆలోచిస్తున్నారు ఈ విషయమై త్వరలోనే ఒక ప్రకటన వెలువడునని భావించవచ్చుతున్నది

(స్వ వి)

కొత్త కరెన్సీ నోట్లు

రాజు బొమ్మ స్థానే అశోకుని స్థూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 క్రొత్త కరెన్సీనోట్లమీద రాజుగారిబొమ్మకు బదులు భారతదేశ రాజ్యాంగరము అశోకుని స్తంభము ముద్రింపబడునని తెలియుచున్నది

రెండు, ఐదు, నూరు రూపాయల నోట్ల క్రొత్త నమూనాను ఇండియాప్రభుత్వము వారి దివరకే ఆమోదించిరని, పది రూపాయలనోటు నమూనాను త్వరలో ఆమోదించెదరని తెలియుచున్నది కుడివైపున రాజుగారి బొమ్మకు బదులు అశోకుని స్తంభము కల ఈనోట్లు క్రొత్త 'వాటర్-మార్కు' కాగితముపై ముద్రింపబడును అశోకుని స్తంభముతోబాటు రెండు రూపాయలనోటుపై అవతలిప్రక్క ఒక కలయములో పెద్ద వ్యాఘ్ర శిరస్సుండును ఈ నోట్ల రంగు స్వల్పముగా మారును క్రొత్త 5 రూపాయల నోటు జాదా లు యిప్పటిమాదిరిగానే వుండును దానిలో ఒక వైపున అశోక స్తంభము, అవతలివైపున మారు లేక్లు వుండును నోట్లరంగు స్వల్పముగా మారును

నూరురూపాయల నోటుపై ఒక వైపున అశోకుని స్తంభము మరి రెండవవైపున రెండు ఏనుగులు నుండును నోటు నీలివారుగా నుండును

క్రొత్త ఒక రూపాయ నోట్లు రాబోవు ఆగస్టుమాసములో చెలామణిలోనికి వచ్చునని తెలియుచున్నది వానిపై ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి కె. ఆర్. కె. మీనన్ సంతకముండును

'చిదంబరంపిల్లై నౌక'

గవర్నర్ జనరల్ చే నామకరణోత్సవం

ట్యూటికొరిన్, ఫిబ్రవరి 9 ఏస్ స్టీమర్ అండ్ జనరల్ ఏజెన్సీస్ వారు ట్యూటికొరిన్‌నుండి కొలంబోకు నడుపనున్న నౌకా సర్వీసుకు ప్రారంభోత్సవం చేయడానికి గవర్నర్ జనరల్ డా॥ సి. రాజాగోపాలాచారిగారు ఇక్కడికి రావడంతో ఇండియా ఆగ్నేయ తీరాన ఉన్న ఈ చిన్నతేలు పట్టణానికి ఒక్కసారిగా అపూర్వమైన ప్రాముఖ్యం వచ్చినది జనరల్ ఏజెన్సీస్ వారు ఈసర్వీసులో ప్రవేశపెట్టిన ప్రథమనౌకకు గవర్నర్ జనరల్ నేడు నామకరణ మహోత్సవం చేసెను ప్రథమ స్వదేశీ నౌకావ్యాపారసంస్థకు ప్రతిష్ఠాపకుడున్నూ, ఆ మరణస్వాతంత్ర్య యోధుడున్నూ అయిన కీ॥ శే॥ వి. ఓ. చిదంబరంపిళ్ళ పేరిట ఈ నౌకకు నామకరణం చేయబడెను

చిదంబరంపిళ్లై 1905 లో ట్యూటికొరిన్ కొలంబోలమధ్య బ్రిటిషుఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి పోటీగా ఒక స్వదేశీ నౌకా వ్యాపారసంస్థను నడుపనారంభించెను కాని రాజకీయ కారణముల లన పిళ్ళగారు అనేక సంవత్సరములు కారాగారమందు నిర్బంధించియుంచబడుటచేతను, కంపెనీకి తగిన ప్రభుత్వపోషణ లేకపోవుటచేతనూ అది క్రమేపీ క్షీణించి అంతరించిపోయెను ఇట్టి స్వాతంత్ర్యయోధుని నామఘన సంస్మరించు చుండగుటకుకై కంపెనీవారు ఈ నౌకకు ఆయనపేరు పెట్టిరి ఎస్ ఎస్ చిదంబరంపేరు పూర్వాశ్రమంలో అలెగ్జాండ్రియా, ట్యూటికొరిన్ జనరల్ ఏజెన్సీస్ వారు ఈ నౌకను ఈ సంవత్సరారంభంలో గ్రీసు ఖాతాలకు చెందిన పాత పాన్లకు కొనిరి

నౌకను బొంబాయిలేవుకు తీసికొనివచ్చి ఆక్కడ దానికి కావలసిన మరమ్మతులు చేయించి తగినవిధంగా పునర్నిర్మించవలసినది ఈపడవ ప్రయాణీకులకే గాకుండా సరుకు రవాణాకుకూడా ఉపయోగింపబడవలెనని 200 మంది ప్రయాణీకులు 2,000 ఘన అడుగుల సరుకు పడుతుంది

యుద్ధానికి పూర్వం ట్యూటికొరిన్ నుంచి కొలంబోకు నెలకు 1000 టన్నుల సరుకు ఎగుమతి అవుతూ ఉండేది

వి. ఓ. చిదంబరంపిళ్లై ట్యూటికొరిన్ కొలంబోలమధ్య వాణిజ్యానికి రెండు పర్యాయములు యాత్రాయాతం చేస్తుంది

ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవం

ఎర్రగుడి, ఫిబ్రవరి 6 భారతజాతీయ కాంగ్రెస అధ్యక్షులు డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారికి డి. లిట్ (న్యాయకోవిద) గౌరవపదవియును సమర్పించుటకుగాను ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవం మార్చి 12 తేది సాయంకాలం విశ్వవిద్యాలయ ఆవరణలో జరుగును

ఢిల్లీ ఒడంబడిక అమలు జరుపుటకు సన్నాహాలు ప్రారంభం

రామకృష్ణరావుతో స్వామిజీ సమావేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8 ఢిల్లీ ఒడంబడిక ననుసరించి సంస్థానకాంగ్రెసు కార్యవర్గము నిర్మాణమయిందనుటకై తాను బూర్గుల రామకృష్ణరావుగారితో సంప్రదింపులు ప్రారంభించితినని సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నేడు ఆంధ్రపత్రిక విలేఖరికి తెలియజేసెను త్వరలోనే సంయుక్త సమావేశమొకటి జరుగగలదని ఆయన తెలియజేసెను సహకరించి పనిచేయుటకు ఢిల్లీలోనే ఒప్పందం జరిగినది కనుక ఈ చర్చలలో నిర్ణయించబడు అంశములు సాధారణము లైనవేనని తాను 'అభిప్రాయ పడుచున్నానని ఆయన తెలియజేసెను

"పోటీకాంగ్రెసు సంస్థ ఏర్పడినతరువాత రాష్ట్ర జిల్లాకాంగ్రెసు సంఘాలకు పోటీసంఘాలు స్థాపించబడినవి వీటిని ఏర్పడిన తరువాతి అసలు కాంగ్రెసుసంస్థ కొన్ని ఎడ్‌హాక్ కమిటీలుకూడా నెలకొల్పటం జరిగినది అసలుసంస్థకు చెందిన సంఘాలనుండి కొందరు సభ్యులు వీటి పోటుకూడా జరిగినది ఈ సంఘాలు, కమిటీలు పునర్నిర్మించుటకై జరుగుచున్న చర్చలలో కొన్ని పద్ధతులు నిర్ణయించవలసి ఉన్నది ఈ సంఘాలు, కమిటీలు పోటీసంస్థ ఏర్పడుటకు ముందుఉన్న సభ్యులతోనే వెనకటివలెనే ఉండవలెనా లేక కొత్తసభ్యులతో తిరిగి ఏర్పరచవలెనా అన్న అంశమునుకూడా ఈ సంప్రదింపులలో చర్చించవలసి ఉన్నది" అని ఆయన తను ప్రస్తుత కర్తవ్యాలను వివరించెను

సంస్థాన భవిష్యత్తు

హైదరాబాద్ సంస్థాన భవిష్యత్తు, భారతజాతీయ కాంగ్రెసుతో సంస్థాన కాంగ్రెసు సంబంధాలు మొదలైన అంశాలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఈ క్రింది విధముగా ప్రసంగించెను

"హైదరాబాద్ భారతదేశంలో లీనంచేసే విషయమై హైదరాబాద్ రాజ్యాంగపరిషత్తు నిర్ణయించవలసి ఉన్నదికనుక సంస్థాన కాంగ్రెసుకు భారత జాతీయ కాంగ్రెసుకు అనుబంధసంస్థగా చేయు ప్రసక్తి ఇప్పుడు అవసరం లేదు హైదరాబాద్‌కు భారతదేశంతో ఎటువంటి సంబంధము ఉండవలెను అన్న అంశం మీద సంస్థాన కాంగ్రెసు తన వైఖరిని 1949 మే నెలలో జరిగే వార్షికసమావేశంలో నిర్ణయించుకుంటుంది ఆ సమావేశంలో అలంగీకరించేవైఖరి, రాజ్యాంగపరిషత్తు ఎన్నికలలో సంస్థాన కాంగ్రెసు ప్రకటించే ఎన్నికల ప్రణాళికకు ప్రధానసూత్రంగా ఉండగలదు"

"హైదరాబాద్ సంస్థానం ఒకప్రత్యేక సంస్థానంగా వుండవలెనా లేక మిగిలిన రాష్ట్రాలలో లీనమైపోవలెనా అన్న సమస్యమీద సంస్థాన కాంగ్రెసు ఏ వాదాన్ని బలపరుస్తుంది?" అని ప్రశ్నించగా ఆయన తీరిగు సమాధాన మిచ్చెను

"ప్రస్తుతం ఏ విషయాన్నీ త్వరపడి నిర్ధారణగా చెప్పుటకు వీలులేదు రాజకీయరంగంలో పరిస్థితులు చాల త్వరగా మారిపోతున్నవి అందువలన నేడు ఉచితంగావున్న అభిప్రాయాలు రేపటికి కాలవిరుద్ధమైపోతున్నవి అందువలన రాజకీయ వాతావరణంలోని వివిధ ప్రవాహములనూ దృష్టిలో పెట్టుకుని అన్ని అంశములనూ పరిశీలించవలసివున్నది"

నల్గొండజిల్లాకు మైసూరు సైనికపటాలం

హైదరాబాద్, ఫిబ్రవరి 8 500 మంది సైనికులతోకూడిన మైసూరు సైనిక పటాలమొకటి నేడిచ్చట దిగినది నల్గొండ జిల్లాలోని కమ్యూనిస్టు విజృంభణము నణచుటకై ఇది అచ్చటకు పంపబడును సంస్థాన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సి. ఎస్. కెల్లీ 11,12 తేదీలలో ఈ జిల్లాలో పర్యటన చేయును 16 వ తేదీ నుండి అతడు నాలుగురోజులపాటు వరంగల్, కరీంనగర్ జిల్లాలలో పర్యటన చేయును (స్వ వి)

కమ్యూనిస్టు అరెస్టు

రంగల్లు ఫిబ్రవరి 7 మానుకోటతాలుకా మరిపెడ్లగూడెం అనే గ్రామంలో గురారి వీరయ్య అను కమ్యూనిస్టు అరెస్టుచేయబడెను ఇతడు దోర్నకట్ల ప్రాంత కమ్యూనిస్టు నాయకుడు

మానుకోట కార్మిక సంఘానికి జి. రామస్వామి అధ్యక్షుడుగాను, టి. సూర్యనారాయణశర్మ కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి

ముస్లింలకు విజ్ఞప్తి

ఖమ్మంపెట్టు ఫిబ్రవరి 5 వరంగల్లు జిల్లా తెల్లపాడు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొలిపాక కేశవరావుగారి అధ్యక్షతను మొన్న జరిగిన రంగధన జరిగెను అధ్యక్షులు తమ ఉపన్యాసంలో కాంగ్రెస్ దృక్పథమొక్క ప్రాముఖ్యతను తెలుపుచు జాతి మత కుల వివక్షణ లేకుండా అన్నివర్గాల వారికి కాంగ్రెసులో స్థానం ఉంటుందని చెప్పి మహమ్మదీయ సోదరులందరు కాంగ్రెస్‌లో చేరవలెనని విజ్ఞప్తి చేసిరి కాంగ్రెస్ కార్యకర్త వసంతరావుగారి ఉపన్యాసంతో సభ ముగిసెను

ఆ రోజునే శ్రీ కొలిపాక కేశవరావుగారి అధ్యక్షతను ఆ గ్రామ కేవాలయంలో హరిజనులు ప్రవేశించిరి

హైదరాబాద్‌కు కరియప్ప గారి రాక

హైదరాబాద్ ఫిబ్రవరి 7 భారత సర్వసేనాని జనరల్ కరియప్పగారు నేటి ఉదయం హైదరాబాద్ వచ్చి సికిందరాబాద్‌లోనున్న ఇండియా దళమును పరిశీలించిరి అప్పుడు కిరి బెంట్ హైదరాబాద్ మిలిటరీ గవర్నరు చౌధరిగారు కూడ నుండిరి కరియప్పగారు హైదరాబాద్ నుండి రేపు విమానంలో బెల్గాం వెళ్లుచున్నారు

నిజాం స్వంతభూములు ప్రభుత్వ వశం

రామానందతీర్థ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 8 నిజాంనవాబు తన స్వంత భూములను (సర్ఫ్-ఇ-కాలు) ప్రభుత్వ స్వాధీనం చేయుచు చేసిన ప్రకటనను సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు నేడు ప్రశంసించిరి సంస్థానంలోని మిగిలిన ఎస్టేటులను కూడ ప్రభుత్వభూములలో కలిపి వేయుటకు యీ చర్య దారితీయగలదనే విశ్వాసాన్ని స్వామిజీ వెలిబుచ్చిరి

ఈ కార్యమును సాధించినందుకుగాను మిలిటరీ గవర్నరును ఆయన ప్రభుత్వమును అభినందించుచు "సంస్థానంలోని భూస్వామ్య పద్ధతిని రద్దుచేయు కాస్యీక్రమమును పూర్తిచేయుటలో వారికి ప్రజలందరి సహకారము ఉండగలదని నమ్ముచున్నాను" అని చెప్పిరి

భారత సర్వసేనాని జనరల్ కరియప్పగారికి మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానంచేసినప్పుడు తీసిన ఛాయాచిత్రం మేయరు, రామస్వామి నాయుడుగారు కమీషనరు నరసింహంగారు సర్వసేనానికి ఇరువైపుల నిల్చున్నారు

గృహనిర్మాణమునకు ప్రభుత్వఋణములు

బడ్జెటులో కోటిరూపాయలు కేటాయింపు

మదరాసు, ఫిబ్రవరి 8 యీ వ్యవహారమే అసెంబ్లీ సమావేశములో బీగం అమీరుద్దీన్ గారి ప్రశ్నకు సమాధాన మిచ్చుచు గృహనిర్మాణశాఖ మంత్రి డా॥ యస్ సుబ్బరాయన్ గారు గృహనిర్మాణసంఘములకు ప్రభుత్వము ఋణములు ఇచ్చుటకు గాను 1948-49 సంవత్సరములో 80 లక్షల రూపాయలు 1949-50 సంవత్సరమునకు కోటి రూపాయలు బడ్జెటులో ప్రత్యేకింపబడినదని చెప్పిరి మద్రాసులో కోఆపరేటివు గృహనిర్మాణసొసైటీ వాయిదాలపై తీర్చుకొనే పద్ధతిని గృహములను నిర్మించుచున్నారు దీనికి ప్రభుత్వము ఋణములిచ్చి గృహనిర్మాణ పదార్థములు యిచ్చి తోడ్పడుచున్నది పీరు అడయారు లో 200 ఇళ్లు కట్టుటకు ప్రారంభించిరి జిల్లాలలో ఇంతవరకు 88 గృహనిర్మాణ సంఘములు ఏర్పడినవని తెలియజేసిరి

ఈ స్కీము మధ్య తరగతివారికి, బీదవారికి ఉపయోగము తక్కువగావుంది వారికితగిన స్కీములను రూపొందించి ప్రభుత్వము పరిశీలించుచున్నదని ప్రధానమంత్రిగారు చెప్పిరి

నేరస్థ జాతులు

వెన్నెలకంటి రాఘవయ్యగారికి సమాధానముగా సభానాయకులు గోపాలరెడ్డిగారు క్రిమినల్ ట్రైబ్స్ పిటిషన్లు ఉన్నవని యు, పిటిషనుల పిటిషన్లు ఎత్తివేసినారని యు, మగతనాటిని ప్రస్తుతమునకు ఆంక్షిదుచున్నారనియు, కొద్దికాలంలో చివరిదిని పిటిషన్లు కూడా ఎత్తివేయవచ్చునని యు, కదిలి వేసినవారు యథేచ్ఛగా తిరుగవచ్చునని యు చెప్పిరి వారిని వర్గీకరించిన తర్వాత నేరములు ఎక్కువైనవో లేదో తెలుపుటకు లెక్కలు లేవని మళ్లీ ప్రశ్నకు చెప్పిరి సిద్దాపురం సిటిల్మెంటు నూరిపేయమని కలెక్టరు సూచించినా అని డా॥ కాస్టుల్ గారడుగగా తమకు తెలియదని సభ్యులు వారిని చేర్చుకోవలసిన సూచనగమనార్హమనిరి. తిరువల్లేలి జిల్లాలో మలబారు కులపువారిని నేర

శాసనము

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంక్వయిరీస్ అండ్ స్టాటిస్టిక్స్

రూరల్ వాటర్ సప్లయి స్కీము

క్రింద పోర్టబుల్ సంపులు నిర్వహించుటకుగాను 78 మంది మెకానిక్కుల ఉద్యోగములకు 1949 ఫిబ్రవరి 28-వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మిలిటరీ సర్వీసులో పనిచేసిన వారికి ఉద్యోగములలో మొట్టమొదటి రెండవ అవకాశము ఇవ్వబడును.

అర్హత—రిజిస్టర్డ్ మెకానికల్ కోర్సు శిక్షణ పొందిన స్కూలులో క్రమము III-వ పారంపరక్రమము చదివి యుండవలెను.

2 మైళ్ల పనిచేయుటకు శారీరకముగా తగినవారుండవలెను.

వయసు 1-7-49 తేదీన 30 యేండ్లకు తక్కువ యుండరాదు. వేతనం స్కేలు రెండు 40-1-50

సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు మధురలో రెండు నెలలు తర్ఫీదు యివ్వబడుదురు ఈ కాలములో వారికి నెలకు రు 25-లు స్టయిఫండ్ యివ్వబడును. 5 ఏళ్ళ వరకు గడ్డి కత్తిరించుటలో ఉద్యోగము చేయుదుమని నిరక్షరాస్యులు, కోరలేదు. డిస్చార్జ్ బోర్డులో పనిచేసి పదవీవిరమణ చేసిన స్టయిఫండ్ పొందుచున్నవారు మాత్రమే పాల్గొనవలెను.

ఇంజినీరింగ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో "XXXII-ఇంప్రిస్ట్రీస్-మిస్‌లేనియస్ రకీదులు" అను పోస్టు క్రింద రు 5-లు కట్టి పద్దరు నెలామ ప్రతి దర్ఖాస్తుతో అతికించి పంపబడినను వారి చిరునామా తప్పక సరిగ్గా వ్రాయవలెను. వివరాలకు దర్ఖాస్తులు గూడి పంపవలెను. మిలిటరీ సర్వీసుగల అభ్యర్థులు, హరిజనులు మరియు రుసుము చెల్లింపనవసరము లేదు.

పి. గోవిందమీనన్,
డైరెక్టర్ ఆఫ్ ఇంక్వయిరీస్ అండ్ స్టాటిస్టిక్స్

ఉబ్బసము

డాక్టర్ కె. గోల్డ్‌స్టీన్‌చే తయారైన
పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్

ఉబ్బసమునకు దివ్యౌషధము రెండు చంచాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును అన్ని మందుషాపులలోనుదొరుకును
రు 1-పాన్సుల ఏపా 1-8 రు 3 12 0
ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్
హంగ్యారావుపేట - బెజవాడ (సౌత్ ఏజంట్లు)

శుభ్రార్థ దీపిక - రు 4-0-0
(652 పుటలుగల తెలుగు పాకెట్ డిక్షనరీ)
సుభాషిత రత్నాకరము రు 1-0-0
(దక్కని టీకతో 200 పుటలుగల గ్రంథము)
- న్యాయములు & జాతీయములు -
(220 పుటలు (వివరణములతో) రు 1-8-0)
ము. వెం శాస్త్రి & సన్సు, రాజమండ్రి

వేలము నోటీసు

కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసు

తూర్పుగోదావరి జిల్లా బోర్డు యాజమాన్యములో వున్న కత్రవులు వగైరాల్ తాలూకా భూములు కౌలు హక్కు 1-4-49 తేదీ లగాయతు 31-3-1954-వ తేదీ ఆఖరుకు అయిదు సంవత్సరములకు పాటుబడి నిమిత్తము 2-3-1949-వ తేదీ లగాయతు వేలము వేయబడును

భూముల వివరములు, వేలము పాట మరతులు వేలముపాట ఏయే తేదీలకు ఎచ్చటి ఎచ్చట జరుగునది, కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసులో ఆఫీసు ఉన్నరోజులలో అడిగి తెలుసుకొనవచ్చును 1949-వ సంవత్సరము ఫిబ్రవరి నెల తాలూకు తూర్పుగోదావరిజిల్లా గెజిట్టు పబ్లికేషన్లులో భూముల వివరములు, పాటపాడే స్థలములు, వేలము తేదీలు వగైరాలతో సహా ప్రచురించబడును.

(సం) జాస్తి రామకోటయ్య,
5-2-49 ప్రత్యేక అధికారి తరఫున

తుంగభద్ర, సంగమేశ్వర ప్రాజెక్టులు

అసెంబ్లీలో ప్రశ్నలకు మంత్రి భక్తవత్సలం జవాబు

చెన్నపట్నం, ఫిబ్రవరి 8 నేడు మద్రాసు అసెంబ్లీ స్పీకర్ శ్రీ మణ్యంగం పిళ్లగారి అధ్యక్షతన సమావేశమైనపుడు నాగప్పగారి ప్రశ్నకు సమాధానముగా పబ్లిక్ వర్క్సు మంత్రి ఎం భక్తవత్సలం గారు తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణము నిమిత్తము 1946-47 లో 92 లక్షలు వ్యయము అంచనా వేయబడెననియు 82 లక్షలు ఖర్చు పెట్టిరననియు, 47-48 లో రూ 121 లక్షలు అంచనావెయ్యగా 95 లక్షలు ఖర్చుఅయ్యెననియు చెప్పిరి నిర్మాణము ఎంతకాలము పట్టుననగా అనుకున్న ప్రకారమే మున్ముందు దగుకుంటున్నామనిరి

శ్రీ నివర్తి ప్రాజెక్టు నిర్మాణసందర్భమున హైద్రాబాదుకు, మద్రాసుకు ఏమైనా ఒడంబడిక ఉన్నదా?

స లేదు

ప్ర అదివరకు చేసుకొన్న ఒడంబడిక లేదా?

స అప్రకారమే పనిజరుగుచున్నది

ప్ర, ఇదివరకు చేసుకున్న ఒడంబడిక ప్రకారము, హైద్రాబాదువారు ఎంత వరకు దానిపై వ్యయముచేసినారు?

స మనకు తెలియదు

స్వర్ణముఖినుంచి నీరు

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి గారి ప్రశ్నకు సమాధానముగా పబ్లిక్ వర్క్సు మంత్రి, కడిపేడు, ముత్యాలపేట, పూడూరు తాలూకాలోని ఇతర గ్రామాల ప్రజలు ఆయా గ్రామ చెర్వులలోనికి స్వర్ణముఖి నుంచి నీరుతీసుకొనివ్వవలసిందిగా కోరిరనియు, ఆ సంగతిని ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనియుచెప్పిరి కోట, కొత్తపాలెం మున్నగు గ్రామాలవారు చల్లకాల్వడాముకు పట్టాలు వేయుమనియు కూడా ఆలోచించుచున్నారనిరి అంచనాలు తయారగుచున్నవనిరి క్రిందపేడ, ఈ ఏడు పంటలుపోయినందున్ల ఆ పని త్వరగా పూనకొందురా అని అడుగగా ప్రభుత్వము ఆ విషయమును పరిశీలించుచున్నదని

సంగమేశ్వరం ప్రాజెక్టు

ఎస్ నాగప్పగారికి పబ్లిక్ వర్క్సు మంత్రి సమాధానమిచ్చుచూ భారత ప్రధానామాత్యులు మద్రాసు వచ్చినప్పుడు ఇతర ప్రాజెక్టులతోపాటు సంగమేశ్వరం ప్రాజెక్టును గూర్చి చర్చించిరి గాని దానికి ప్రత్యేక ప్రాధాన్యము ఏమీ లేదనిరి డబ్బు కావలసినవారు అప్పుడు అడగరాదా అనగా దానికి అది సమయమే గాదనియు, దానికి నిర్ణీతమైన మార్గము ఉన్నదనియు మంత్రిగారనిరి చర్చలు సద్యోఫలితము నివ్వవనిరి

శ్రీ దిరుమల్తి రామస్వామి - రామపాదసాగరమును గూర్చిగూడా చర్చించినారా?

స - అవును

రాఘవయ్యగారు - డా॥ పాపాజిగారు వచ్చినప్పుడు సంగమేశ్వరంద్వారాక నెల్లూరు ప్రాంతముల ప్రాజెక్టు నిర్మాణము చేయుట యుక్తమని సంహా ఇచ్చినారా

-సమాధానమిచ్చుటకు వ్యవధి కావలెను

సింగరాయకొండ దొంగమార్కెటు కేసు

వన్నెలకంటి రాఘవయ్య గారికి సమాధానముగా వ్యవసాయ మంత్రి 783 బరిల బంగారాలు చూపించుచు సింగరాయికొండకు ఎగుమతిచేయబడి, నెల్లూరు గుంటూరు జిల్లాలలో దొంగమార్కెటు జరుగుచున్నదనియు, జిల్లా వ్యవసాయాధికారి ఆ సరుకును చూడలేదనియు, ఇన్‌స్పెక్టర్ జనరల్ విచారణలో ఇప్పుడు ఆ కేసు ఉన్నదనియు, ఎవరు ఎగుమతిచేశారో ఇంకా తెలియరాలేదనియు చెప్పిరి

నాగప్ప దొంగమార్కెటు దార్లకు నడి ఒజారులలో ఉరితియ్యవలెనని భారత ప్రధాని చెప్పినారగదా? ఇంత రకు మీ ప్రభుత్వంవారు ఎందెందిని ఉరితీశారు (నవ్వు)

స "భారతప్రధాని ఉరితీస్తానన్న ఇండియన్ పీనల్ కోడ్ ఉరితియ్యనిస్తాడు"

కృష్ణాజిల్లాలో ధాన్యసేకరణ

బి అండ్ సి మిల్లుకు అధికారం

మదరాసు, ఫిబ్రవరి 7 కృష్ణాజిల్లాలో ధాన్యసేకరణ చేయుటకు బకింగ్‌హాం కర్నాటక మిల్లు మద్రాసువారికి అనుమతి ఇవ్వబడినది మొదటరకము ధాన్యము రు 7-2-0 రెండవరకము ధాన్యము రు 6-12-9 చొ॥న కొనుటకు అనుమతి ఇవ్వబడినది గుడివాడ, గుడ్లవల్లేరులోని 2 రి ఏజంటులు బ్లాకుమార్కెటుకేసు ఇవ్వనట్లు తెలియ లేదు ఈ సంవత్సరములో ఈ మిల్లువారు 2402 టన్నుల బియ్యమును సేకరించిరని నేటి అసెంబ్లీ సమావేశములో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆహారమంత్రి డా॥ రాజన్‌గారు చెప్పిరి

ఉపప్రశ్నలకు సమాధానమిచ్చుచు యూనియను కార్మికులకు సప్లయిచేయుటకుగాను బకింగుహాం కర్నాటిక్ మిల్లువారికి పర్మిషను ఇవ్వబడినది ఇటువంటి లేబరయూనియనులకుండి దరఖాస్తులు వచ్చినవారికి పర్మిషను ఇచ్చు విషయము ప్రభుత్వము ఆలోచిస్తుంది దరఖాస్తుదారుల ఆర్థికస్థాయి, నిజాయితీని పరిశీలించి ప్రభుత్వము ధాన్యసేకరణకు అనుమతి ఇవ్వవలసియున్నదని డాక్టర్ రాజన్ చెప్పిరి

కననూర్ స్పిన్నింగ్ మిల్లు

కననూర్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్లుకు మిల్లులో తయారయిన వస్త్రములు పంపిణీచేయు విషయములో కొన్ని మినహాయింపులు ఇవ్వబడినవి ఇటువంటి మినహాయింపు మరొకమిల్లుకుకూడా ఇవ్వబడినది ఇందులన ప్రభుత్వ రినియమాలేమీ మారరు అని పరిశ్రమల మంత్రి శ్రీ కె రాఘవన్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి

ఉపప్రశ్నలకు సమాధానమిస్తూ బ్లాకుమార్కెటుచేయకుండా ఇతరులకు వర్తించే నియమములన్నీ పరిశీలకూడా వర్తించుచున్నాయనంతరము నిర్మించబడి మిల్లుయిన పనికి వుత్పత్తి ఎక్కువ అగునిమిత్తం సహాయమివ్వకలసిందిగ ఇండియా ప్రభుత్వము వారి సలహా ననుసరించి చేయబడినదని పరిశ్రమల మంత్రి సమాధానమిచ్చిరి

హిందూస్తానీ ట్రయినింగుటీచర్లు

హిందూస్తానీ టీచర్లుగ ట్రయినింగు పొందుతున్నవారికి ఉపకార వేతనములు ఇచ్చుటలేదని శ్రీ వేదరత్నంపిళ్ళగారి ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి చెప్పిరి

నికర ఖర్చులో సగముభాగము గ్రాంటుగ ప్రభుత్వము ఇస్తున్నది ఈ గ్రాంటు ఇదివరలో గ్రాంటు పొందుతున్నవారికి ఇవ్వబడుచున్నదని ఉపప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రిగారు చెప్పిరి

ప్రస్తుతము ట్రయినింగు విద్యార్థులకు ఉపకారవేతనములు ఇచ్చుచున్నట్లు వీరికి కూడా ఇవ్వకూడదా అనే బి యస్ మూర్తిగారి ప్రశ్నకు సమాధానంగా ట్రయినింగు ఇస్తున్న సంస్థ మదరఖాస్తు చేయాలని మంత్రిగారు చెప్పిరి

పేరాలలో ఆకలివల్ల మరణాలు

గుంటూరుజిల్లా పేరాలనుండి నల్లూరు అన్నములేక మరణించినట్లు రిపోర్టు వచ్చినది ఈ విషయమై విచారణ జరుపబడినది గుంటూరు జిల్లాకలెక్టరు విచారణ జరిపి పైనల్లూరు ఆకలి లేకగాక సహజ మరణము పొందిరని శ్రీ బి యస్ మూర్తిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆహారమంత్రి గా॥ రాజన్ తెలిపిరి

బి అండ్ సి మిల్సు రిటైలు డీలర్లు

బకింగుహాం కర్నాటక మిల్లువారు రిటైలు వ్యాపారస్తులను నియమించుటలో ప్రత్యేకపద్ధతిని అనుసరించుచున్నారు వస్త్రముల పంపిణీ క్రమముగా జరుగుటకు పాతడీలర్లను సాధ్యమైనంత వరకు వుంచుటకు అనుమతి ఇవ్వబడినది ఈ విషయములో కలక్టరు వారిష్టము వచ్చినట్లు చేయుటకు అనుమతించబడిరి అని శ్రీ యం జి నాచేళవెట్టియార్ ప్రశ్నకు సమాధానమిస్తూ పరిశ్రమలమంత్రి గా॥ సీతారామరెడ్డిగారు సమాధానమిచ్చిరి

బకింగుహాం డీలర్లు కొందరు ఇతర రకము వస్త్రముల వ్యాపారముకూడా చేయుటకు అనుమతించబడిరని శ్రీ డి విరామస్వామిగారి ప్రశ్నకు మంత్రిగారు సమాధానమిచ్చిరి

మలబార్‌కు విజయవాడ బియ్యం

మలబార్ కలెక్టరు 7-2-48 తేదీ ప్రాసిన ఉత్తరములో కోరిన ప్రకారము 10405 టన్నుల ధాన్యం విజయవాడ, తాడేపల్లిగూడెముల నుండి దిగుమతి చేయబడినది అందు మిగులు 7241 బస్తాలు ఇంత వరకు పంపిణీ చేయబడినదని పి బి పాషన్ కూడా సాహెబు ప్రశ్నకు ఆహారమంత్రి సమాధానమిచ్చిరి

"త్రాణరాక్షి" మొదలగు పాసీయములు

ఈ రాష్ట్రములో త్రాణరాక్షి, పర్వరాక్షి, ప్రసవరాక్షి అనే పేరిట పానీయములు వ్యాప్తిలో వున్నవి ఇవి లెంగుపూరు నుండి వస్తున్నవి వీనిలో మత్తు భాగము వున్నదని తెలిసిన తరువాత వీని దిగుమతి నిషేధించబడినదని, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు ఫిర్కా డెవలప్‌మెంటు మంత్రి గా॥ గురుపాదంగారు సమాధానమిచ్చిరి

వీనిలో నూటికి 87 పైచిలుకు మత్తు పదార్థము వున్నట్లు పరిశీలించి వీటిని దిగుమతి కూడా మంత్రిగారు తెలిపిరి

ఆనందాశ్రమం సభలు

ఆనందాశ్రమం, ఫిబ్రవరి 4 రాయల సీమ నిర్మాణకార్యక్రమ ప్రచారకుల మహాసభ మొదలైనవాటితోపాటు ఈనెల 13 న గ్రామీయసంస్కృతిమహాసభ, 14 న ఆంధ్రరాష్ట్ర వ్యవసాయపనిముట్ల ఉత్పత్తిదారుల మహాసభకూడ జరుగును

దాన్యసేకరణ

శ్రీ బిక్కిని వెంకటరత్నంగారి హెచ్చరిక

మదరాసు, ఫిబ్రవరి 8 శ్రీ బిక్కిని వెంకటరత్నంగారు, తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు యిట్లు విన్నవించుచున్నారు

తూర్పు గోదావరిజిల్లాలో ధాన్యసేకరణ యింత రకు చాలతక్కువగనున్నది ఇది ప్రభుత్వానికి జిల్లావాసులకు చాల చిన్నతనంగానున్నది ప్రభుత్వంధరలు యిపుడు స్థిరపరచబడినవి కావున రైతులందరు తమ వద్దనున్న ఆదనపు ధాన్యమును ప్రభుత్వంవారికి వెంటనే యిమ్మని కోరుచున్నాను జనవరి 31-వ తేదీ నాటిదాక అదనపు ధాన్యము ప్రకటించినచో బస్తాకు 12 అణాలు రయితుకద్ద తీసుకుంటారని జిల్లాకలక్టరులు ప్రకటించియున్నారు ఆ తేదీ ఫిబ్రవరి ఆఖరువరకు పొడిగించాలని నేను అధికారులను కోరియుంటిని వారంగీరింతురనియే నమ్ముచున్నాను కనుకరయితులంతా వెంటనే తమవద్దనున్న ఆదనపుసరుకు ప్రభుత్వ ఏజెంటులకు యిమ్మని కోరుచున్నాను"

తెలుగు విజ్ఞాన దినము

విద్యార్థులకు న్యా॥ రాఘవరావు గారి హితవు

మదరాసు, ఫిబ్రవరి 6 విద్యార్థిదశలో అలవరచుకున్న సుగుణములు మీ భావి జీవితము జయప్రదమగుటకు తోడ్పడును వైద్యవిద్యార్థులు శరీర లక్షణములే గాక మానవ స్వభావమును తెలుసుకోవాలి ఒక్క వైద్యునందే అభిరుచి చూపక ఇతరకళలను కూడా అభ్యసించవలెను అని న్యాయమూర్తి శ్రీ చింతలుంట రాఘవరావుగారు మదరాసు మెడికల్ కాలేజీవారు జరిపిన తెలుగు విజ్ఞాన దినోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ చెప్పిరి

న్యాయమూర్తి రాఘవరావుగారింకా యిలా అన్నారు 'స్త్రీలు వైద్యము చదువుట వారి సహజ స్వభావానుగుణ్యముగ యున్నది' అనిరి

శ్రీ సంజీవ దేవ్ గారు కూడా మాట్లాడిరి

పారిశ్రామిక తగవుల పరిష్కారం

మదరాసులోని కార్మిక సంఘముల ప్రతినిధులరవరు ఆదివారంనాడు సభ చేసి పారిశ్రామిక తగవుల చట్టము అమలు జరిపే విధం సంతృప్తికరంగాలేదు గనుక, దాన్ని సవరించుచు ఆర్డినెన్సు అమలు జరిపి కార్మికులకు న్యాయం చేకూర్చాలని కోరుచు తీర్మానించిరి అంగుకు కృషి చేయుటకు ఒక కార్యవర్గమును నియమించిరి సభకు టి యస్ రామానజంగారు అధ్యక్షత వహించిరి

శ్రీయాజ్ఞవల్క్య మహాజనసభలు

గుంటూరు, ఫిబ్రవరి 8 శ్రీ యాజ్ఞవల్క్య మహాజనసభలు ఇచ్చట ఈనెల 12, 13 తేదీలలో దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి భవనమందు, దాసెర్ల వెంకట్రావుపంతులుగారి అధ్యక్షతను జరుగును. కాన శుక్ల యజుర్వేదీయ హోళయులెల్లరు విచ్చేయవలెనని వంగిపురపు చలపతిశర్మగారు కోరుచున్నారు

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజుగారు

మదరాసు కౌన్సిలు అధ్యక్షులు శ్రీ ఆర్ బి రామకృష్ణరాజుగారు 8 వ తేది రాత్రి ఏలూరు, 9 తాడేపల్లిగూడెం, రావిపాడు, తిణుకు, పాలకొల్లు, 10 వ తేది నరసాపురం, పిప్పర చూచుకొని, తాడేపల్లిగూడెం మీదుగా 11 ఉదయం మదరాసు చేరుదురు

ఉద్యోగుల మార్పు

జి శింహాద్రిగారు, గుంటూరునుండి చిత్తూరు కలెక్టరుగా మార్చబడిరి

గొజ్జు మొహిద్దీనుగారు గుంటూరికి, జి సీతారామయ్యగారు కాకినాడకు (నూతులకు) డిస్ట్రిక్టుకలక్టరులుగా మార్చబడిరి

నూజివీడు హైస్కూలు జిల్లాబోర్డు పరమగుట

నూజివీడు, ఫిబ్రవరి 7 స్థానిక శ్రీ రాజా రంగయ్యప్పరావుమోన్నత పాఠశాల, దాదాపు 6 లక్షల రూపాయల ఆస్తులతో ఈ సంవత్సరం జనవరి 1 నుండి కృష్ణాజిల్లాబోర్డువారికి స్వాధీనము చేయబడెను జిల్లాబోర్డు స్థానిక ఆఫీసరు పర్వతలు అసిస్టెంటు పి వి రమణయ్యగారు 4 వ తేదీనవచ్చి, ఆస్తులు పరిశీలించుకొని స్వాధీనము పొందిరి ఈ స్కూలు ఉపాధ్యాయులకు గత ఎంత్సరము తాలూకు 10 నెలల జీతములు రాలేదనివున్నవని, ఈ సంవత్సరం జనవరి నుండి మాత్రమే బోర్డువారిస్తారని, బకాయి జీతాలు జమీందారుగారే ఇవ్వవలసి వున్నదని తెలియుచున్నది అని ఎప్పుడు చెప్పినో అని ఉపాధ్యాయులు అందోళన పడుచున్నారు (స్వ)

• కెప్లర్ 'కు ధన్యవాదములు

ప్రపంచ ఖ్యాతిపొందిన ఒక చంచామాల్ట్ సారముతోకూడిన 'కెప్లర్' కాడ్‌లివర్ ఆయిలు చాలా మంచిది ఒక ఔన్సు 'కెప్లర్' 3,500 అంతర్జాతీయ యూనిట్ల రక్షణ విటమిను అను 'ఎ' విటమినును, 500 అంతర్జాతీయ యూనిట్ల 'డి' విటమినును, ఎముకలకును, పళ్లకును బలమును, పటుత్వమును కలుగుటకుగాను ఇచ్చును జబ్బుపడిన తరువాత తేరుకునే స్థితిలో ఉంటే పెద్దవారుకూడా అధికబలముకొరకు 'కెప్లర్'ను తీసుకొనవలెను అందరు కెమిస్టులవద్దను అన్ని స్టోర్లలోను దొరుకుతుంది

ఆహారమే కాక విటమిన్లుకూడ 'KEPLER' BRAND

మాల్ట్ సారముతోకూడిన కెప్లర్ బ్రాండ్ కాడ్‌లివర్ ఆయిలులోఉన్నది
బ్రోస్ చెంబరిం అండ్ కో తయారీ

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతిపొందిన మూలధనము	రు	1,00,00,000
చందావేసిన మూలధనము	రు	72,00,000
విలువబడి చెల్లించబడిన మూలధనము	రు	53,00,000
రిజర్వుఫండ్	రు	62,00,000

మా హెడ్ ఆఫీసులోను, మద్రాస్ రాష్ట్రములోని బ్రాంచీలలోను మూడు మొదలు ఆరుమాసాలవరకు రు 10,000/-కు అంతకుపైబడి మొత్తములకు ఈ క్రింది వడ్డీరేట్లపై ఇప్పుడు సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును

3 మాసాలకు సం॥నకు 2¼% చొప్పున
4,5 మాసాలకు సం॥నకు 2½% చొప్పున
6 మాసాలకు సం॥నకు 2¾% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సం॥రం సెప్టెంబరు 30 తేది తర్వాత నిలవయుండబడవు
(బోర్డువారి అనుమతిని)
యస్ గోపాల అయ్యర్
సెక్రటరీ



వ్యాపారం మీదగాని కులాసాగాగాని మీరు ఎక్కడకు పోయినను, మిత్రులను ఎవరైనా గమనిస్తునే యుంటారు వారు మిత్రులను గురించి ఏమనుకుంటారు? పోకుగా నుండేవారు చక్కగా అలంకరించుకుంటారు అట్టి చక్కని అలంకారము శిరోజ శృంగారంతోనే ప్రారంభిస్తుంది అందువల్లనే ప్రపంచమందలి శిరోజ శృంగార సాధనము లన్నింటిలో బ్రిల్‌క్రీమనకు అత్యధికము ఎక్కువ బ్రిల్‌క్రీమ్ రెండు విషయాల్లో అత్యుత్తముగా పనిచేస్తుంది 1 కోటిన పద్దతిలో శిరోజములను రోజంతయు నుంచి, వాటికి మృదుత్వము, మిగనిగ, జీవము నిచ్చును, 2 శిరస్సు నకు చల్లదనము, నెంద్రుకకు దుర్లకు పుష్టి నిచ్చి శిరోజములను ఆరోగ్యవంతములుగా నుంచును బ్రిల్‌క్రీమును వాడి ఊడిపోతున్న శిరోజములను, చుండును లేకుండ చేసికొనుడు.

మీరు ఇంకను—మీ శిరోజములకు బ్రిల్‌క్రీమను వాడండి

BRYLCREEM
బ్రిల్‌క్రీమ్ అత్యుత్తమ శిరోజ శృంగార సాధనము

★ బ్రిల్‌ఫామ్ —క్రీమ్ షాంపూ (ట్యూబులో) ఇప్పుడు దొరకును

అయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17.

గ్లైకోడిన్ టెర్ప్-వసాకో

దగ్గును వుపశమించి, నివారించును

ఆలెంబిక్ వారిచే తయారుచేయబడినది

సౌందర్యమునకు మూలపీఠము ఆరోగ్యము. ఆరోగ్యవంతమైన శరీరమైతేనే కాస్త సౌందర్యమునకు యెటువంటి దోహదము కలుగుచుండును. ఆరోగ్యవంతమగు శరీరమున్ని కలిగి వుండటానికి, మైత్యరసమయొక్క కదలిక ముఖ్యంగాలో సాకటి పైదన్ను పై-కోలెన్సు. బాలవరకు పిత్తస్రావాన్ని వృద్ధిపరచి, ఆహారం జీర్ణమగుటకు సహాయపడుతుంది ఈ విధంగా రక్తాన్ని అభివృద్ధి చేసి వాస్తవిక సౌందర్యానికి పునాదియగు మంచి ఆరోగ్యాన్ని కలగజేస్తుంది. ఇది బాజారు పరకు అధికధరగల టానిక్ యౌషధముగా తయారు చేయబడినది

BI-COLATES STEARNS

ఆంధ్రపత్రిక-ఉగాదిసంచిక

రచయితలకు, చిత్రకారులకు విజ్ఞప్తి

ఏప్రిల్ తీరుననే, రానున్న 'విరోధి సంవత్సరాది నాటికి ఆంధ్రపత్రిక ఉగాదిసంచికను సర్వలక్షణ లక్షితముగా ప్రకటింప దలపెట్టినాము రచయితలును, చిత్రకారులును తమతమ ఉత్తమ రచనలను పంపి మాకు తోడ్పడ ప్రార్థించుచున్నాము ఆ రచనలను ఫిబ్రవరిలోగా చేరునట్లు గోరెదము

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక

కావ్య రచన ఆదర్శ, ప్రయోజనములు

నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషన్మహాసభలో ప్రముఖుల ప్రసంగాలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

తూపరాణి, జనవరి 8 నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత పరిషత్తు మహాసభ నేడద యము శ్రీ అంబటిపూడి వెంకటరత్నం అధ్యక్షతన సమావేశమయినప్పుడు కావ్య రచన ఆదర్శముల గురించి పలువురు ఉపన్యసించిరి

లోకవంది శంకరనారాయణగారు ఉపన్యసించుచూ ఇంతవరకు సంస్థానములో "ఆంధ్ర" అన శబ్దము నుపయోగించుటయే నేరముగా భావింపబడుచుండెడి దనిరి ఆంధ్రత్వము నడచివేయుటకు ప్రభుత్వ మెంతియో ప్రయత్నించినది ఇక్కడి భాషాపక్షపాతులు, పాపితీపరులు లేకపోలేదు కాని వారి అభిరుచులను నలిబుచ్చుటకు కాకాశము లేకపోయినది ప్రజలక్షేమం కాని పరిపాలనా విధానము బలవంతముగా అమలు చేయబడినది జాతి సంస్కృతికి అనుగుణము గా లేని విద్యావిధానము ప్రజలపై రుద్దబడినది ఆంధ్రసాహిత్య పరిషత్తులో ఎవ్వరునూ ధైర్యముగా నేరుటకు వీలులేకపోయినది తిత్పరితముగా ఆంధ్ర సంస్కృతి దెబ్బతినెను సంస్థానము బయట ఆంగ్ల ప్రాబల్యముచే ప్రాంతీయ సంస్కృతులు దెబ్బతిని, అచిత విద్యావంతులు ఆంగ్లమాధ్యమపుత్రు లయిరి సంస్థానములో ఉర్దూకీక ప్రాబల్యముకూడా ఉన్నదనియూ విశ్వవిద్యాలయము ద్వారా దాపురించి, సంస్థాన ప్రజలను దాసదాసులుగా చేసినది తల్లికోట యందంతో ఆంధ్రసంస్కృతి అంతమయినదని కొందరి భావము అట్లే కాకతీయ సామ్రాజ్య నిర్మాణముతో ఆంధ్రసంస్కృతి అంతమైనదని మరికొందరి భావన ఒకరోజుగాని, ఒక రాచరికముగాని అంతమయినంతమాత్రమున మన సంస్కృతియొక్క ప్రయోగ మునకేల ఆగిపోవలెనో మనకవులు ప్రజలను ప్రబోధించి వారిని ఉత్తేజపరుపనెక్కడా ప్రయత్నింపలేదు మనప్రజలకూడా కవులను గౌరవించి, మన్నింపలేదు మనకు కవులకన్న రాజులు అవసరము పెండ్లి, తల్లికోటతో మనచరిత్ర ముగిసినది మనము తిరిగి చరిత్రలో ప్రాధాన్యత వహించుటకు కంకణము కట్టుకొనవలెనని శంకరనారాయణగారనిరి

అంబటిపూడి వెంకటరత్నంగారు ప్రసంగించుచూ సాహిత్యములో పొసగట్టని జ్ఞానము గాని శిల్పము గాని కళగాని విద్యగాని తర్కగాని యోగముగాని వేదనిధి క్షీరసాగరము వంటి ఈ సాహిత్యములు మనసదులు లేవు ఓనిని జ్ఞానము తెలిసినవాడు లేడు లోకములో కనిపెట్టిన శాలదీ ఎన్నియో రహస్యములు బయల్పడుచున్నవి యుగములు మారినను రాజ్యములు మారినను సంఘమర్యాదలు మారినను, మారని ధర్మములు కొన్నిఉన్నవి ఆ ధర్మములను నవలంబనము చేసికొని కావ్యరచన జరుగును అయితే లోకములోని సన్నివేశములు దానినుంచి చరిత్ర ఆర్థిక శాస్త్రము రాజకీయము విజ్ఞానము ఎవరి కనుకూలమైన ముక్కలను వారు లాగి కవిని తమ శుభలేఖలో కలుపుకొనగలుగుదురు

కావ్యము, శోభాయాత్ర పుట్టి నశించునది కాదు కవిపుంగవులు ప్రతి ప్రాబల్యమునకు లొంగిపోక, ఆత్మదృష్టిని సంపాదించుకొనవలెను. కావ్యరచనకు ధర్మవాంఛ, నీతిమార్గమే, ఆదర్శము కావ్యము రచయితియొక్క ఆనందమునకే గాక, ఇతరుల ఆనందముకొరకు కూడా కావ్య కళలోపమే కళ అనునది ఏమంటి గట్టిమాటకాదు కవి దీక్షితుని దగ్గరనుంచి భాజపరకూ యుండు అంతస్థు లన్నింటిలో ఎచటనైనా ఉండును సమస్త లోకపోటియొక్క అనుభవ విధులలో నుంచారను చేయును. మనము పాడినదంతయు సంస్కృతము కాని సంస్కృతత్వము చదువ నక్కర లేదుట ఏమియు లేదు గాని, వాడుమాటల నిత్యప్పలు తెలియకపోవుట, ఒకటి ఉపర్గ ధాతువులతో అర్థభేదాలు చూపుట ఉపయోగించుకొనుట మిందలైన మాటలు తెలియకపోవుటవల్ల మన కవిత్వ అర్థము చదువువారు [illegible]

జ్ఞానము

[illegible]

యువకులకు [illegible]

రచయితలు కొ[illegible]

కులు కలముల [illegible]

మనలను కొన్ని చేతిపట్టి అందుల [illegible]

కలలో గ్రహించిన, అసలు తమకు వ్రాయుటకు ఏమైనను శక్తి ఉన్నదా అనుకొని వింత పదురుకు తయారవ తప్పకుండా కలములను చేతబట్టిరా—ఆ నడవడి అది అంతయు గ్వయముపై కంటె నిజాయితీపై ఎక్కువ ఆధారపడియుండును కాలకుంలదీక్షిమన భాషలో కూడా చాలా మార్పులు జరుగుచున్నవి రచనలో స్వాతంత్ర్యము ఎక్కువ లభ్యమైనది కట్టుబాట్లు సడలినవి విదేశీయ భావములను మనము అనుసరించుటకు నుయు, మనసాంప్రదాయములో వాటి బీజములు ఎక్కడయినా ఉన్నవేమో చూచి వాటికి రూప మిచ్చుపద్ధతి ననుసరించినచో మన విశిష్టతను నిలబెట్టుకున్న వారల మరుదుము మర్యాదకు పెనుకపడినచో, అందరునూ పెనుకకి నెట్టుదురు ముందుకు పోయినచో మన కేసైనను సుగతి గల్గును. ఆంధ్రులలో ఐకమత్యమును కల్గించుటకు సాహిత్యమైనా ఉపకరించునేమో మన యువకులు చూడవలెను రచయితలు సమన్వయ మార్గములో ప్రయాణించి ప్రజలకు ఆత్మీయులు కావలెనని వెంకటరత్నంగా రుద్బోధించిరి

ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ఆంధ్ర సాహిత్యముపై ఆంగ్ల భాషా ప్రాబల్యమును గురించి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు "మహాస్వరనము"ను గురించి, అనుముల రాఘవశర్మ "సంస్కృతనాటకము"ను గురించి ప్రసంగించిరి

బిరుదు వెంకటశేషయ్యగారు "గ్రామీణికభాష"పై ప్రసంగించుచూ, గ్రాంథిక భాషావాదులు కేవలము సంస్కృతభాషా సమాసములతో తెలుగును నింపివైచి, తెలుగు నుడికారమును చంపివైచిరనిరి చివరకు తెలుగువారలే నిన, సంస్కృత వ్యాకరణజ్ఞాన మత్యవసరమయినదనియు అయితే వ్యావహారికభాషనే ఉపయోగింపప్రారంభించినచో, ప్రాంతీయ భేదములు, యాసలు అడ్డరావా అని అడుగవచ్చును "నేడు ఈ మాండలిక భేదములను తొలగించు నవసరము వచ్చినది భాషను సమీకరింపవలెను అప్పుడు మనకు చక్కటి భాష సృష్టియగుటయేగాక, గ్రాంథిక, వ్యావహారిక, గ్రామ్యభాషలకుండు దూరములు తగ్గిపోతవి మనకు లేనట్లు అనేక శబ్దములు లభించును నల్గురకు అర్థమగు భాష ద్వారానే అందరకు ఉత్తమభావము అందుబాటులోనికి తెచ్చుట సుస్థిరము అని శేషయ్యగారనిరి

మధ్యాహ్నము వానమామల భగన్నాథాచార్యులుగారు నీతాకల్యాణము హరికథ చెప్పిరి ఆతర్వాత జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సహస్రావధానము చేసిరి.

తొలిరోజు కార్యక్రమ వివరాలు

ఆంధ్రపితామహుని చేపతాకారోహణము

పరిమళ్ళపాసన నిన్న ఉదయము ప్రారంభమయినది ముందు ఆంధ్రపితామహుడు పాడిపాట హనుమంతరావుగారు జాతీయ పతాకారోహణము ఒరుపుచూ, తమకీ గౌరవావకాశము నిచ్చినందుకు పరిషత్తువారికి కృతజ్ఞత తెల్పిరి భారతమాతకు గౌరవించి రక్షించుట ప్రతి పౌరుని యొక్క బాధ్యత యని ఉద్బోధించిరి

మహాసభ జరుగుచున్న 'ఆంధ్రనగరము' ముఖద్వారము త్రివర్ణపతాకములతో ముచ్చటగా అలంకరింపబడెను ద్వారము పైన స్వర్ణమయ శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారి ప్రతి కృతిచిత్రము నుంచిరి నగరములో పురాతన వస్తుప్రదర్శనము, ఆధునిక ప్రదర్శనము చిత్రకళా ప్రదర్శనము, గూగ, గ్రంథి చెవిటి విద్యాలయ ప్రదర్శనము, కుటీరపరిశ్రమ ప్రదర్శనము చక్కగా ఏర్పాటు చేయబడెను త్రివర్ణపతాకాలంకృతమైన ఉపన్యాసపీఠికపై శ్రీ సుకులు మీనాక్షి టి నారాయణరావు, [illegible] వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, పండిత సదాలక్ష్మి, నాగులపల్లి కోదండరామయ్య, చిలుకూరి నారాయణరావు, రాజా రామేశ్వరరావు బొమ్మ [illegible] సత్యనారాయణ, [illegible] గ్రామచారి, సుంకరం లక్ష్మీబాయి [illegible]

[illegible]

మాదిరెడ్డి హనుమంతరావు [illegible] యణరావు, పర్వతం [illegible] రావు, [illegible]

[illegible]

[illegible] మలనుంచి [illegible] అనేక శ్రీ పురుషులు కాకా, అనేకులు గ్రామీణులు వచ్చిరి

సింగరాజు భారత బాలికా పాఠశాల పిల్లలు ప్రార్థన చేసిన తరువాత శ్రీయుతులు లక్ష్మణశాస్త్రి, గోపాలాచార్యులు, పురుషోత్తమరావు, ధరణీధరావధానరావు, పులిగిల్ల హనుమంతరావుగారలు కావ్యగానము చేసిరి తర్వాత ఆహ్వానసంఘాధ్యక్షులు కాళోజి నారాయణరావు, అధ్యక్షులు రామచంద్రరావు, ప్రారంభోపన్యాసకులు రామేశ్వరరావు, పురాతన వస్తుప్రదర్శనారంభకులు పర్వతం వేంకటేశ్వరరావుగార్లు ఉపన్యసించిరి (మిగతా ముఖ్యమైన ఉపన్యాసములు ప్రతికలో ఇదివరకే ప్రచురితమైనవి)

తెలంగాణములేని ఆంధ్రరాష్ట్రము తంత్రులు లేని వీణె

శ్రీ దేవులపల్లి రామానుజరావు మహాసభకు విజయమును కోరుచూ శ్రీయుతులు దెబ్బవాన రామచంద్రారెడ్డి, శ్రీ చిలుకూరి నారాయణరావు, వేములపల్లి శ్యామయ్య మొదలైనవారిచే పంపించిన సందేశములు చదివిరి శ్రీ నారాయణరావిల్లు వ్రాసిరి "సారస్వత పరిషత్తు మహాసభలో పాల్గొనుచున్నవారందరునూ, నాకు ఆప్తమిత్రులు. కొందరు ఆప్తబంధువులు తక్కినవారు సారస్వత బంధువులు, అందరునూ ఆంధ్ర బంధువులు, మహాసభ "ఆంధ్రనగరము"లో జరుగుచున్నది ఆంధ్రనగరమనగా కాకతీయ రాజధానియు ఓరుగల్లు తెలంగాణమందలి ప్రతి పల్లె, ప్రతినగరమునూ ఆంధ్రనగరమే గత నూరేండ్లలో ఆంధ్రత్వము విస్మృతమయినదో మరొక్కసారి ఈ మహాసభలో విస్మరింపుము, చాటుడి 'ఆంధ్రరాష్ట్రము వచ్చుచున్నది కాని తెలంగాణములేని ఆంధ్రరాష్ట్రము పూర్ణము లేని బూరె, తంత్రులు లేని వీణె, కట్లులేని కబోది"

చిత్రకళాప్రదర్శన ప్రారంభోత్సవం

శ్రీమతి సంగంలక్ష్మీబాయిగారు చిత్రకళా ప్రదర్శనమునకు ప్రారంభము చేయుచూ, "చిత్రకళాప్రదర్శనమునకు నన్ను ప్రారంభము చేయమనుట చిత్రముగా నున్నది" అనిరి "అందులో నేను స్త్రీని అనగా పురుషులంతా సమర్థతతో మాట్లాడవలెను మాట్లాడుట ఒక కళ ఒక్కమాట్లాడుట ఏమిటి! కూర్చొనుట, నిలబడుట అన్నియూ కళాసంబంధమైనవే కొందరు ఏమనిని చేసినప్పటికిని కళ ఉట్టిపడుచూ యుండును కొందరు స్త్రీలు ఇంటిని పొగుచేయుదినమును చూచి చాలా మనోజ్ఞముగా నుండును చివరకు వంటచేయుటలో, వడ్డించుటలో ఎంతెయో ముచ్చటగా ప్రవర్తింతురు అడుపిల్ల మారాం పట్టుట కూడా కళయే కాని అత్తయింటికి వెళ్లుటతో ఆ పిచ్చికళలన్నీ మాయమవుతవి మర్యాదయే మన కళ, మన ధర్మము కళయే తింకి బట్ట పెట్టుగలరు నూలు వడుకుట ఒక కళ గాంధీగారి రామరాజ్యము కళాజీవనముపై ఆధారపడినది"

ఆంధ్రము — గ్రంథములు

శ్రీ మూపాటి వెంకటరమణాచార్యులు (శేషాద్రి రమణకవులు) పుస్తక ప్రదర్శనము నారంభించుచూ, వేద పురాణములలో ఆంధ్రులు చేర్కొనబడినవిగా మన రాజులు చిరకాలము పరిపాలన చేసిరి మనరాజ్యము నరాకాసి గుండ్లు అను అనార్యులపమాధులు గోచరించుచున్నవి ఆ సమాధుల మందలి వస్తు సంచయమును, కుపిటకల స్వరూపమును పరిశోధించినవారు, ఈ దేశమున నాలుగువేల సంవత్సరముల క్రిందట ఈ ఆదిమనివాసులు ఉండెడివారని తెల్పుచున్నారు ఈశిలపటికలపై, వ్రాయబడిన సాంకేతిక లిపి ప్రదర్శనమే యోగ్యము తెలంగాణా ప్రాంతములోని అనేకపాలకులు సంస్కృతాంధ్రకవులకు ప్రోత్సాహించిరి కాని నోరుగలకొండన, బమ్మెర పోతన, పాలకుర్కి సోమనను, వేములవాడ భీమను, రాజా మల్లారెడ్డిని, స్థానాంతరములను జేసిరి ప్రఖ్యాత వ్యాఖ్యాతి అయిన కోలచలమల్లినాథుని స్వగ్రామము మెదక్ మండలములోని "కొలచెలమ" అతనివంశీయులు అతేద్రవాసిన తాళపత్ర గ్రంథములను ఈమధ్యనే ఏటగలిపి, ఎవ్వరికిని అక్కరకు రాకుండగా జేసిరి వరంగల్ చెంతగల మడికొండలో, నూరేండ్లక్రిందట పండితనాగభట్టను మహాకవి నివసించి యుండెను. అతడు సంస్కృతములో 2400 శ్లోకములు గల రామకథాకల్పలతను, ఆంధ్రమున అధ్యాత్మరామాయణమును రచించెను ఆ తాళపత్రగ్రంథములను వారివంశజులు ఎవ్వరికీ ఇవ్వరైరి తీరా ఆ గ్రంథములను చదువ తిరిగివేసినవి మన తాళపత్రగ్రంథములను సేకరించి, ముద్రింపించుటకు ప్రభుత్వ, మెకన్జీకారులు చాలా ప్రయత్నములు చేసిరి "మన పూర్వ గ్రంథములను సంవాదించి, ఆ అగూల్యసాహిత్యమును ప్రజానీకమున కందించుట మన ధర్మము అని వెంకట రమణాచార్యులు గారు విన్నవించిరి

[illegible]

శ్రీ [illegible] ప్రతాపరెడ్డి, [illegible] వెనిటి, [illegible] వారల [illegible] ప్రదర్శనము ప్రారంభించుచూ, ఈ దయనీయుల [illegible] తెలివితేటలు అందరకూ ఉండవనిరి ఒక అంగము లోపించినను, ఇతర అంగముల శక్తిని వినియోగించుకొని, ఆ లోపమును అధిగమించుట గొప్పచాతుర్యమనుక తప్పదు గ్రుడ్డివాడు బాగుగా తెలిసినవానికలేనే నడచిపోవును మూగవారిదంతయూ కళాజీవితమే, వారిదంతయూ అభినయ జీవితము సైగలు - భావసంజ్ఞలుచేయుదురు చెవిటివారికి ఏమియూ వినపడగు వారుమూగవారితో సమానులే ఇట్టి దురదృష్టములు తరచుగా నాటువైద్యుల వైద్యజీవితము గానో, తల్లితండ్రుల అవివేక ప్రవర్తనవల్లనో, సుఖరోగములవల్లనోవచ్చును ఏమైనప్పటికిని ఇట్టివారు మనదేశములో ఏబది లక్షలమందియున్నారు వీరికి చదువుచెప్పుటకు కొన్ని శాస్త్రీయపద్ధతులు కనిపెట్టబడినవి వీరికి ఆర్థిక సహాయముచేయుట మనవిధి అని ప్రతాపరెడ్డిగారు విజ్ఞప్తి చేసిరి

అంతటితో ఉదయపు కార్యక్రమము పూర్తి అయ్యెను

చారిత్రిక సమావేశము

మధ్యాహ్నము చారిత్రిక సమావేశము ప్రారంభమయ్యెను శ్రీ నూరవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించిరి, చరిత్రలేకున్నచో మన సంస్కృతి అంధకారములో పడిపోవునని ప్రాచీనచరిత్రను మనవారు వ్రాయ లేదనిపాశ్చాత్యులు మనల నాక్షేపించుచుందురు ఆ ఆక్షేపణ సరికాదు. మన వేదములు పురాణములు చారిత్రక భౌగోళిక వివరముల సమగ్రముగా గాకున్నను, సక్రమముగా రచించినవి కాని ఆమధ్య కొందరు చిత్తమొచ్చిన జర్గనలన్నింటినిచేర్చి, గంధ్రదేశము చేసినచో తిరిగి ప్రాచీనకాలమున మనపాలు పొంగు ప్రయాణములు చేసిరి చరిత్రలు వ్రాసిరి కాని మనకిల్లలకు ప్రస్తుతము యుద్ధములను గురించిమాత్రమే బోధించు మన పూర్వసంస్కృతిని బోధించు చరిత్రలు మన బాలబాలికలకు అత్యవసరమని ప్రతాపరెడ్డిగారనిరి

శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు ప్రసంగించుచూ, మనదేశచరిత్రలు సరిగా వ్రాయబడలేదనిరి మనచరిత్రలను వ్రాసిన ఇంగ్లీషువారికి దొరికిన సాధనసామగ్రి అసంపూర్తిఅయినది ప్రాచీనాంధ్రులు వాడుకొనినవస్తువులన్నియు చరిత్రకారులు కనుమరుగు మార్చి జానికి "మత్తిలి" అని పేరు పెట్టినారు. కాని ఇంతవరకు ఆ గ్రంథములను మన విశ్వవిద్యాలయమువారు ప్రచురింపకూనుకొనలేదు.

వాఙ్మయములోకూడా అనేకమార్పులు ఎప్పటికప్పుడు వచ్చిపడెడివి అటు నృత్యమున, ఇటు సంగీత సాహిత్యములను అన్నింటిని మేళవించి మనవారు యక్షగానమును తయారుచేసిరి అనేక సంప్రదాయములు ఇతరులనద్దనుంచి స్వీకరించి వాటిని ఎరువుతెచ్చుకున్న వాటినిగా తెలియరాకుండా, మనవారు ఎప్పటికప్పుడు క్రొత్తదనమును సృష్టించుకొనిరి సంస్కృతిని పెంపొందించుకొనిరి నేడు స్వాతంత్ర్యము వచ్చినది సంస్కృతి నభివృద్ధి చేసికొనుట కనేక అవకాశములున్నవి మన సంప్రదాయములను చెరుపకుండగా, మనమెంతవరకైనను పురోగమించు అవకాశములున్నవి, అట్టి పని మనకెంతయో అవసరము అని కర్తగా యభివర్ణించిరి.

తరువాత కొమర్రాజు లక్ష్మణరావు భూపాల్రావు మాదన్నమంత్రిగురించి తాము వ్రాసిన పరిశోధన వివరములను, గడియారం రామకృష్ణశర్మగారు "అలంపూరు శాసనము" లపై తాముచేసిన పరిశోధన వివరములను వినిపించిరి

వయోజనవిద్య బోధనా మార్గములు

సాయంత్రం జరిగిన సమావేశములో దేశికాచార్యులుగారు వయోజన విద్యను గురించి మాట్లాడుచూ ఇట్లనిరి పాఠశాలకు గాక వయోజనులకు కొన్ని అవసరములు, అవధరణములు ఉండును వారికి బాలురకువలె గాక, ప్రపంచ విషయములను గురించి చిత్రపూర్వకముగా బోధింపవలెను బోధించు విషయముయొక్క శిక్షకులు ఆకర్షణీయముగా తేలికగా అర్థమగునట్లుగా నుండవలెను వారికి బోధించువారిని ఉపాధ్యాయులనుటకన్న దర్శకులనుట మంచిది బోధ అనుటకన్న సంభాషణ చర్చ అనుట ఆకర్షణీయముగా నుండును పాఠశాల అనుటకుబదులు క్లబ్బు లేక సమాజమనుట బాగుండును వారిని ప్రశ్నలు ప్రశ్నోత్తరములతో విసిగించి, వారిలో కోపద్వేషములను పెంపొందించుటకంటె, స్నేహపూర్వకముగా, నూచనగా బోధించుట అవసరము విసోదకరమును, ప్రచారజనకరమునూ తేలికగనూ ఉండు వృత్తులను నేర్పవలెను

పిమ్మట రావాడ సత్యనారాయణగారు వ్యాసకాలాంపానద్వారా అనేక విజ్ఞాన విషయములను వివరించిరి రాత్రి వినోద ప్రదర్శనము జరిగెను.

జాతికి గతచరిత్రే జీవము!

పురాతన వస్తుప్రదర్శనమును ప్రారంభించుచు హయ్యా వెంకటేశ్వరరావుగారు ప్రపంచములోని ఏజాతికైనా దాని గతచరిత్రమే జీవన మనిరి చరిత్రలేనిజాతికి ఉనికి లేదు సంస్కృతి లేదు నాగరకత లేదు దానికి సంబంధించిన సర్వస్వము లేదు అనిరి అయితే ఈ చరిత్ర నిర్మాణ పెటులు జరుగుచున్నది? దీని ఉత్పత్తిస్థానమేది? యని ప్రశ్నించువప్పుడు, ప్రాచీన వస్తు పరిశీలనమువల్లనే దానికి సరియైన ప్రత్యుత్తరము లభిస్తుంది ప్రాచీన వస్తువు మనకు చరిత్రయొక్క కీలకము. దాని కళాత్మకతలతో చరిత్రకు జీవనము ఇచ్చుచూ తత్ఫలితమైన సంతతికారకు కడుపుబ్బా దాచియుంచిన సాంస్కృతిక నిక్షేపములు ప్రాచీనవస్తువులు. ఈ రత్నరాసులను భద్రపరచుట మనకర్తవ్యము తద్వారా జాతికి చరిత్రమెక కర్తవ్యమో చెబినిగలదు

భారతదేశము నందలి ప్రాచీన వస్తుసంపదలో మనయాంధ్రులకు శ్రేష్ఠభాగము తెలంగాణము దీనికి మూలకారణము కాకతీయ గర్వకారణము ఓటి కొక్కసారి పరిశీలించినచో హృదయము ద్రవించిపోతుంది ఆనాటి మనసభ్యత, మన సంస్కృతి, మన శిల్పకళాకుశలత, మన రాజకీయ నిర్వహణ పరాక్రమము వాటి బుద్ధిశక్తి బోధపడుతుంది పిరిగిపోయిన ఇనుపకత్తులు తుప్పుపట్టి పోయిన కొండాపురనగరము అంధ్రుల ప్రాచీన ఔన్నత్యమునకు నిదర్శనము

మన యాంధ్రసామ్రాజ్యచరిత్రకు ఈ పురాతన శాసనములు మరియు వస్తువులే ప్రమాణములు, శ్రీ శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు మరియు చిలుకూరి వీరభద్రరావుగారి కృషివలన ఆంధ్రుల చరిత్ర కొకరూపము వచ్చినది శ్రీ రుద్రంపల్లి సోమశేఖర శర్మగారు తమ జీవితమే అంకితమొనర్చి దానికి పరిపుష్టి గలుగజేయుచున్నారు, వీరికి మనయాంధ్రులు కృతజ్ఞులుగా నుండవలసి యున్నది. మన రాష్ట్రమున శాసనాధికారములు, అధికారులు వారు ప్రశంసనీయమైన సేవ జేసినారు ఇంకను చేయుచున్నారు ఇంకను పరిశోధించి ఆంధ్రచరిత్రకు పత్రాలు దిద్దవలసి యున్నదేమో?

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 9

వేరుసెనగ (కర్నూలు కొ ఎక్స్ట్రా గిడ్డంగులు) మెషీన్ (కిల్పుటూర్కు గోదావరి) బజారు (కొత్తది) రు 150-0-0 151 వేరుసెనగగింజ ఎక్స్పెల్లర్ (టూలోల్) (సేల్పుటూర్కుతోసహా) రు 32 [illegible]

ఆముదం బజారుజెలితి ఎక్స్పెల్లర్ పర్ ఇంగ్లీషుకాంకి 500 పౌనులు [illegible] రు 310-0-1

పెంకాయనూనె (39 పౌను [illegible] గుడబ్బా) రు 62-8-9 62-8-9

బంగారు - కంకి నేటి మధ్యాహ్నం 1 గంటకు [illegible] ఎక్స్ఛేంజి భాగ్యనగర్ [illegible] పర్ తోలా రు 75-9-0 పెట్రోలు బంగారు తులం 117-0-0 మాసబంగారు 118 2 0 కిలుకంకి తులం 100-8 (నాణ్యత) 183-0-0 కంకి తులం 1 కి 1-14-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 8

మార్చి 81 56/81 57 మే 81 23/81 24 జూలై 80 00/80 12 అక్టోబర్ 27 70/27 75 డిసెంబరు 27.57/27 57 మార్చి 27 50/27 50 మే 27 27/ నా జూలై 26 57/వా.

బ్యాంకింగ్ పోజిషను		23 34
మార్చి (గరిష్ఠధర)		82 02
(కనిష్ఠధర)		81 95
మార్చి వాయిదా ధరలు		
నేటి ప్రారంభం	పెంచు	82 01
నిన్న		82 02
ముగింపు	పెంచు	81 76
నిన్న		81 91

మీ అదృష్టములో ఏమి వ్రాయబడినది?

మీకు ఒక సంవత్సరములో జరుగబోవు సంభాషణములను తెలిసికొనగోరినచో నేడే ఒక కార్డులో మీవిలాసమును, ఒక పుష్పము పేరు, వ్రాసి పంపండి మేము జ్యోతిశ్శాస్త్రరీత్యా మీకు గలుగు లాభనష్టములను, ఏ వ్యాపారము చేసిన లాభం పొందవచ్చు, యేయినముగా సంపదగలుగును, ఉద్యోగము ఎప్పుడుదొరకును, మీ సోదరుల అభివృద్ధి, దాంపత్యసౌఖ్యము, ఆరోగ్యము, వ్యాధి, దూరప్రయాణములు, శస్త్రచికిత్సలు, లేక పరీక్షలయందు విజయము, వివాహము, భూమి, లేక ఆస్తిలభించుట సౌఖ్యమును, జాతకమును మీ కార్డు చేరినవెంటనే మాపరిశీలనము ఫలితము సంవత్సరఫలితము రు. 1-4-0 కు V P ద్వారా పంపగలము పోస్టేజి ఖర్చులు వేరు చదువు పట్టుదల వృత్తి వంతముగ మార్చుకొనుటకు సులభము వ్రాసి పంపగలము ఇంకనూ లాభాలు కష్టములనుండి తప్పించుకొనవచ్చును ఒకసారి పరీక్షించినచో తెలియును మా జాతక ఫలములకు తప్పని నిరూపించిన మీరు పంపిన రూపాయలు పాపము చేయబడును

Pt DEV DUTT SHASTRI RAJ JYOTHSHI (A B M)
KARTARPUR (E P)

హింద్ సైకిల్స్‌వారి హేండిల్ బార్స్



తయారుచేయువారు

హింద్ సైకిల్స్ లిమిటెడ్ బొంబాయి

సంస్థారకులనకో [illegible] ఎజంట్లు, దరకా [illegible] 11 బ్రాంచ్, మదరాసు.

SKF
బాల్ బేరింగులు
స్టాకువద్ద నుయిచేయబడును
50 0 SKF N 6803
1000 SKF No 6305
మొత్తం లాటుకు యావత్తు అపరులు పంపవలెను
జాబు బుంగ్లీష్లలో వ్రాయవలెను
POST BAG No 3219
Bomb 1 B

కావలెను

ముని ల్ అదభుతము, బంగ కన్నడము మ్యాకళలో పనిచేయుటకు ద్విభాషా మాస్టారి కొరకు కావలెను దరఖాస్తుదారులు కోరిన గానీ నీ మా ష్టా లో యి క ప్రైవేటు యితర కెట్టి రీతి గాని ప్యాసైన వ వలెన కట్టి చేసి కొన్న అభ్యర్థి ఎ హి మాస్టారికి తో డు యి ర మయములు మూడ బోధి వ సి యున్నదా కావ వాయ అరు తెలుపు లేదా కన్నడములో వర్నాక్యులర్ ఫైనల్ గాని పెట్రికులేషన్ గాని లేదా ఫీగైనా తికగ్నయిం కా డిన ప్రైయివి సు ట్టి రికుగాని ప్యాసైవు ం లెన లెక్టు చేసు కొన్న అభ్యర్థి లకు స్కూల్సు కమిటీహారిచే నారయి ప్రకారము విద్యా ప్రైయివిరు అర్హ తలను బట్టి జీతము యివ్వబడును వారికి మునిసిపల్ ప్రివిలేజు యివ్వబడును ప్రయోజనములున్న ప్రావిడెంట్ ఫండ్ ప్రయోజనములున్న యివ్వబడును

దరఖాస్తుదారులు తమ ధరఖాస్తులలో, మీరిదూ స్టాఫ్ లోను వారి మాతృభాషలలోను ప్యాసయిన తరగతులు, అర్హతలు, వాడు పంపాబడిన సర్టిఫికెట్లు, హిందూస్థానీ, ఇంగ్లీషు మాతృభాషలలో వారికున్న బోధ నాశక్తి మరియు యోగ్యత వారికున్న అనుభవము తెలుపవలెను

పై సర్టిఫికెట్లు కాపీలతో పాటు దరఖాస్తులు సెక్రటరీ, స్కూల్సు కమిటీ, గిల్డర్ టాంక్ బిల్డింగ్, లామింగ్టన్ రోడ్డు బొంబాయి 7 అడ్రెసుకు, 1949-వ ఫిబ్రవరి 12-వ తేదీకి మిందటకంద చేరునట్లు పంపవలెను

కే ఖంక్ షా, —
సెక్రటరీ, స్కూల్సు కమిటీ
స్కూల్సు కమిటీ ఆఫీసు, గిల్డర్ టాంక్ బిల్డింగు, గ్రాంటు రోడ్డు, బొంబాయి 7

ఈ రివాల్వరు దాని ఉత్తమ గుణములకు పేరొందినది మేలిరకపు అమెరికా తయారీతో పరిశుగ గంపు ఆడుగుండ్ల అటోమాటిక్ రిపీటర్ డయల్ అమర్చబడినది భయంకరశబ్దము విస్ఫురవ్వల వెదలించును దొంగలను వన్యమృగాల్ని పారద్రోలును అనమామగు ఆత్మరక్షణాయుధము

ధర నెం 2222 రు 6 8 0 నెం 3333 రు 7 13 0 నెం 4444 రు 8 12 0 గుండ్లతో అదనపు గుండ్లు 4 డజన్లు రు 5 తోలుబెల్టు 1 8 రు 5/ బూబ్రిక్ టేంగు ఆయిల్ సీసా 1 8 రు 1 4 0

UNITED TRADERS P. B. No. 243 CAWNPORE.

ఘనసారచందిని
ఎరుపు తెలుపు నలుపు చుడుకుగల ఏడు సమమాత్రాదులను అందించును సీసా రు 2 4/ అమపానమునకు చందిని అత్తరు సీసా రు 1/ పోస్టేజి ప్రత్యేకం వి కే ఎండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం పెరిదేపి నెల్లూరుజిల్లా
గ్రాంథి : 7 సీసాలు మొదటివిరి మ్రాత్ర

A quick remedy for FILARIA
ARSENO-TYPHOID
ఉద్భవమైన ఫిలేరియా వ్యాధిని తుదముట్టించండి
ఫిలేరియాకో పోరాటానికి ఆర్సెనో టైఫాయిడ్
మీ ఆయువాగారము
CALCUTTA CLINICAL RESEARCH ASSN, Ltd 6 chowringhee Rd Calcutta
Branch: SITABALDI NAGPUR

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St, G T Madras

ఆంధ్ర వైద్యకళాశాల క్రమాభివృద్ధి

రజతోత్సవసభలో ప్రిన్సిపాలు నివేదిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 ఆంధ్ర వైద్యకళాశాల రజతోత్సవము, నిన్న ఉదయము కింగ్ జార్జి ఆస్పత్రి ఆవరణలో ప్రత్యేకము ఏర్పాటుచేయబడిన యూరోపియన్ శిబిరములో జరిగిన కళాశాలపూర్వ విద్యార్థుల ప్రారంభోత్సవము అయి దెంచిరి. కాసు ఎ కేసు సుధీంద్రులు జాతీయగీతము పాడుటతో కార్యక్రమము ప్రారంభమైనది.

కళాశాల ప్రధానాచార్యులు డాక్టరు ఎన్ జి జి తిక, ఉత్సవ సమ్మేళనము పాలూనవచ్చిన ప్రముఖులకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ వి కెట్టి కరీ కి పెంకటరావుయూత్తి పంతులు యు నగర కళాశాల ప్రధానాచార్యులు డాక్టరు ఫ్ ల్ శాంతి యా గార్లకు పూర్వ విద్యార్థులు మొదలయినవారికి స్వాగతమిచ్చుచు పాశ్చాత్యదేశాలలో ఇ క ప్ర శ్థ పు స్థింపడి ప్రోత్సాహమును కలిగి మనదేశ లో ఇ కను అటిది లేకు డుటపు విచారము ఇలిపుచ్చిరి సోవిల్ మెడిసిన్ ప్రాధాన్యమును కాణి చిరి

పిమ్మట ఆరోగ్యశాఖామంత్రి కెట్టి వారు ప్రారంభోపన్యాసము చేసి ఆ ఉపన్యాసము ఈ త్రికలో ఇది రక ప్రకటితమైనది

రజత మహోత్సవనిర్వహణ సంఘ కార్యదర్శి కెట్టిసెంట్ కళ్లలో బి ఎస్ రావు గారు, రాజమహేంద్రి అమృతిశాన్, పర్వ కల్లి రా ధాకృష్ణన్, కట్టమంచి రామలింగారెడ్డి, కెట్టి సెంట్ కళ్లలో భాటియా డాక్టర్ ఎస్ తిరుగూర్తి, ప్రధాని ఓమందూరి పెద రామస్వామిరెడ్డిగార్లు మొదలయిన పారు పంపిన శుభసందేశముల చదివిరి

కళాశాల చరిత్ర

పాండాలేగారు, కళాశాల పాతికేండ్ల చరిత్రను సమీక్షించుచు, కళాశాల విషయంలో స్థళయాంధ్రోద్యమకాలము గతించినదని, కళాశాల ఇప్పుడు స్థిరమయిన స్థితికి వచ్చినదనిరి పామగలరాజావారి చలవవల్ల ఈ కళాశాల 1928 జూలై 19 వ ప్రారంభింపబడినదనీ పరీక్షగా లెక్కప్రకారమయితే గత జూలైలోనే ఈ ఉత్సవము జరుపవలసినదనీ, కాని అనివార్య ఆటంకాలవల్లే అప్పుడు జరుపలేకపోయినదనిరి

కళాశాల ప్రారంభింపబడి నప్పుడు ఇందు 82 మంది విద్యార్థులుండిరి, కాప్టెన్ ఎఫ్ జె జాండర్సన్ ప్రిన్సిపాల్, వాల్టేరు రాణి శ్రీమతి గోదెచెట్టి జానకమ్మ గజపతిరావుగారి సహాయముతో అప్పట్లో నున్న వైద్యపాఠశాల నిమిత్తము 1905 లో కట్టించబడి, జిల్లావైద్యశాల ఉంటూ వచ్చిన భవనములోనే ఈ కళాశాల వుండెడిది 1923 ఏప్రిల్ 28 న కింగ్ జార్జి ఆస్పత్రికి పానగల్లు రాజావారి ప్రారంభోత్సవము జరిపిరి పాత వైద్యశాలకు 1927 లో ఎత్తివేసిన తర్వాత, కింగ్ జార్జి ఆస్పత్రిని కొత్త కళాశాల ప్యాకేజీగా చేసిరి '24 జూలైలో పిజియాలజీ శాఖ చేర్పబడెను 1925 జనవరి, 6-న అప్పటి గవర్నరు గాస్కోయిన్, ప్రస్తుత శాఖాలజిశాఖ భవనమునకు కంఖుస్థాపన చేయుట, దానికి ఆయనే 27 డిసెంబరు 12 న ప్రారంభోత్సవము చేయుట జరిగెను

1928 డిసెంబరులో ఈ కళాశాలలో చదివిన విద్యార్థుల ప్రథమజట్టు వైద్య పట్టభద్రులయిరి

కళాశాల అభివృద్ధితోపాటు, దీని కను బంధముగన్న కింగ్ జార్జి ఆస్పత్రికూడ వృద్ధి చెందుచు వచ్చెను 192 పడకలతో ప్రారంభమయిన ఈ ఆస్పత్రిలో ఇప్పుడు 400 పడకలున్నవి ఈ సంఖ్యను 1000 కి పెంచుటకును, కళాశాలలో చేర్చుకొను విద్యార్థుల సంఖ్యను 100 కి హెచ్చించుటకును ప్రకటనలు చేయబడినవి. 9 లక్షలతో ప్రేక్షణికల్ బ్లాకు, 12 05 లక్షలతో విద్యార్థుల హాస్టలు, 18 67 లక్షలతో నర్సెస్ క్వార్టర్సు కట్టించుట ఇవి ప్రారంభమైనవి అగు నాతన పద్ధతుల పై ట్వీన్ అపార్టుమెంట్ విధానము కట్టించుట వీటన్నింటిలో ముఖ్యమైనది. దీనికి గత సంవత్సరం మే లో కంఖుస్థాపన జరిగినది

940 లో, ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షుడు డాక్టరు కట్టిమంచి రామలింగారెడ్డిగారి సూచనపై ప్రభుత్వం ఈ కళాశాల పేరును 'ఆంధ్ర వైద్యకళాశాల' అని మార్చుటకు అనుమతించెను ఆ సంవత్సరమే విశాఖపట్నంలో భారతీయ వైద్యసంఘ సమ్మేళనము జరుగుట చెప్పతగిన మరొక అంశము

1945-లో కళాశాల ప్రధానాచార్యత్వము భారతీయునికి లభించినది ఆ పదవిని వహించిన ప్రథమభారతీయుడు స్వర్గీయ డాక్టరు భాస్కర మీనన్

ఈ కళాశాల ద్వారా వైద్య పట్టభద్రులయిన వారు నేడు ఆంధ్రదేశమున ఎందరో గలరు వారిలో పలువురు, భారత ప్రభుత్వోద్యోగములలోను, రాష్ట్రీయ ప్రభుత్వోద్యోగములలోను, స్వతంత్ర వృత్తిలోనూ ఉండి నేర్పరు లనిపించుకొనుచున్నారు కొందరు రాష్ట్రములోని వివిధవైద్య కళాశాలలలో ఆచార్య పదవులలోకూడ నుండిరి పలువురు ఇప్పుడు ఈ కళాశాలలోనే పనిచేయుచుండిరి అని పండాలెగారు ఉపన్యసించిరి

తర్వాత సర్ కొంకి వెంకటరామయ్యార్తి పంతులుగారు ఉపన్యసించిరి (వారి ఉపన్యాసము ఈ పత్రికలో నిన్న ప్రకటిత మయ్యెను)

డాక్టర్ ఎ ఎల్ నారాయణగారు సైంటిఫిక్, ఫార్మాస్యూటికల్ ప్రదర్శనముల ప్రారంభించుచు పరాయి ప్రభుత్వము తోజాలలో పరిశోధనాభ్యాసములు నిరుసా హపరచబడినవని, విద్యా సంస్థలలో కిటికి తాపోరంటు వారి కెన్నడు ఇష్టములేదనీ, స్వరాజ్యము వచ్చినతర్వాత పల్లెంకు సూసములలోనే అద్భుతమైన మార్పులు జరిగినవని నుడివిరి ప్రధానామాత్యులు పండిత జవాహర్లాల్ నెహ్రూ పరిశోధనాలయముల అభ్యాసముల ఆవశ్యకతను నొక్కి వక్కాణించినని, అయితే ఇది కేంద్ర ప్రభుత్వ సమ్బంధించినంత రకకిని ఎంచిన్నదైనాని, ప్రస్తుత ప్రభుత్వములు దీని ప్రధాన్యము గుర్తించి ట్లయినా కనపడుట లేదనిని భారతవైద్యశాస్త్రలో తెలిసి తేటలపు లోటులేదనుచు, స్వర్గీయ డాక్టరు మల్లాప్రగడ సుబ్బారావుగారిని తర్కించి చెప్పిరి

లెఫ్టినెంట్ కర్నల్ రామణరావు తీర్థ ందనములతో సభ ముగిసె

హైదరాబాద్‌లో ధాన్యాల బ్యాంకులు

వాటి కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 8 హైదరాబాద్ రాష్ట్రంలో యిప్పటికు 13928 ధాన్య బ్యాంకులున్నవే ఇవి సహకార విధానము మీద ఏర్పాటు చేయబడినవి ఖుతుపు ప్రారంభంలో మూడు నెలలో నూటికి పది ఎ ప్పన అత్యధిక వడ్డీకి అప్పిచ్చే యా పద్ధతి కడీ లను రద్దుచేసి యిలా ప్రారంభించిన వ్యవహారాలకు ధాన్య యావత్తు లోకి వాటాలు క్రమంచేసి ధాన్యాలే ఋణంగా యిచ్చి తిరిగి వడ్డీతో పాటు ఋణము ధాన్య రూపంగా ఇవ్వబడుట యే యీధాన్యాల బ్యాంకు కార్యక్రమ విధానము

మొదటిబ్యాచు 1939 లో ప్రారంభ మైనది 1945 నాటికి 1886 బ్యాంకులు ఏర్పడినవి వీ సాయదార్లు మరి ధాన్య లేవిగా తీసుకొనే ధాన్య ఏర్పాటుపుటతో దేవి నేకర లో 8వ వంతు యీ ధాన్య బ్యాంకు ఋణగా యివ్వబడి నిల్చియి వీరి వడ్డీ తో నేటికి 8828 బ్యాంకులు ఏర్పడుట తటస్థించి వీటి మొత్తం సభ్యుల సంఖ్య 7 77000 వీటి స్వంత ఆస్తులు రు 7604000లు స్థానాలలో 61 % గ్రామాలలో ప్రతి గ్రామానికీ ధాన్య బ్యాంకు లున్నవి ఒకరికి కలెక్టరుగారు చేసిన తృప్తికరి అరికట్టి క్రమ పద్ధతులో ధాన్యాలు పంపక చేయటానికి మరో పక్క ధరలో పెరగు బ్లాక్‌మార్కెటు అవటానికీ, 1945లో ఏర్పాటు చేయబడిన తాలూకా అభివృద్ధి సహకారసంఘాలతో కలసి ధాన్యాలబ్యాంకులు పని చేయుచున్నవి

లాతుకుంటలో మాంటెస్సోరీ పాఠశాల

మిలిటరీ గవర్నరుచే శంకుస్థాపన

హైదరాబాద్ ఫిబ్రవరి 7 హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ భాగ్వాత్‌గారు మొన్న సాయంకాలం లాతుకుంట దగ్గర మాంటెస్సోరి పాఠశాలకు శంకుస్థాపన చేసిరి మాంటెస్సోరి విద్యాపద్ధతులమీద నడుపబడుచు యీ పాఠశాల ప్రత్యేకంగా పేదవారి బడిన కులాల పిల్లలకే ఉద్దేశింపబడినది. ఈ పాఠశాలకు చౌధరీగారు పేరు పెట్టబడినది. మిలిటరీ గవర్నరుగారు ప్రసంగించుచు, దేశానికి నాయకత్వం గల నాయకులను యీ పాఠశాల తయారు చేయగలదని, తాను హైదరాబాద్‌లో ఉన్నన్నాటికీ లేక పోయిన ఎటికీ యీపాఠశాల తమకు అత్యంత ప్రియమైనదిగా నుండగలదనీ చెప్పిరి ఈ దర్శనార్థ శ్రీమతి అరుణా చౌదరీగారు కడుపుడిమెక్కడను పాటిరి

పెనకబడిన జాతుల సాంఘిక సేవా సమితి తరఫున కాందిశీకుల పునరావాసవిధికి గాను మిలిటరీ గవర్నరు గారికి రు 111లు సమర్పించబడెను.

ఆదిమవాసుల అభివృద్ధి

మిలిటరీ గవర్నరు సందేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 7 ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిమవాసుల అభివృద్ధికి సంస్థాన ప్రభుత్వం కృషిచేయగలదని హామీనిచ్చుచు హైదరాబాద్ మిలిటరీ గవర్నరు చౌధరీగారు ఆదిమవాసుల కొక సందేశమిచ్చిరి ఈ సందేశమును ఆదిలాబాద్‌కు 28 మైళ్ళ దూరంలో గల ఇచ్చాపురంలో ఆదిమవాసుల సంత జరుపుకొను సందర్భంలో బ్రిగేడియర్ వర్మగారు చదివిరి ఈ సంతకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి 4 వేలమంది ఆదిమ వాసులువచ్చిరి ఆదిమవాసుల అభివృద్ధికి సంస్థాన ప్రభుత్వం కృషిచేయగలదనీ, శాంతి భద్రతలను కాపాడుటలో వారు ప్రభుత్వంతో సహకరించ వలసిందనీ సందేశంలో తెలియజేయబడెను హైదరాబాద్ ప్రభుత్వంలోని గ్రామ పునర్నిర్మాణశాఖ సభ్యుడు నవాబ్ జైనయార్ జంగ్ గారు ప్రసంగించుచు ఆదిమవాసుల అవసరాలను ప్రభుత్వం గుర్తించినదనీ వాటిని నెరవేర్చగల దని తెలియ యిచ్చిరి

స్వస్థానాలకు కాందిశీకులరాక

హైదరాబాద్, ఫిబ్రవరి 8 హైదరాబాద్‌పై పోలీసుచర్య జరుగుటకుముందు, తర్వాత, గోలాపూర్‌లో తలదాచుకొనుటకు వలసపోయిన దాదాపు 800 మంది హరిజనులు, ముస్లింలు ఉస్మానాబాద్ జిల్లాలోని తమస్వస్థానాలకు తిరిగివచ్చి వారని తెలియుచున్నది వీరిని యింతవరకు బొంబాయి ప్రభుత్వమే పోషించినది

ఖమ్మంపెట్టు జాల్నాలలో ప్రభుత్వం రెండు తాత్కాలిక జైళ్లను ఏర్పాటు చేసినది

పారిపోయిన ఖైదీలు పట్టుబడుట

హైదరాబాద్‌పై పోలీసుచర్య సందర్భంలో సికందరాబాద్ జైలునుండి తప్పించుకొని పారిపోయిన 97 మంది ఖైదీలలోను మొత్తం యిప్పటికి 11 మంది పట్టుబడి వీరు పారిపోవుటకు కొంతమంది జైలు అధికారులు తోడ్పడినారనీ, యీ అధికారులపై విచారణ జరుగుచున్నదనీ తెలియుచున్నది

టూటీ చేయబడిన ఆస్తి

హైదరాబాద్ నగరంలో జనవరి 30 నాటి కల్లోలముల సందర్భంలో లూటీ చేయబడిన దాదాపు రు 2000 ల ఆస్తిని స్థానిక పోలీసులు పట్టుకొనిరి ఈ సందర్భంలో యింతి రకు 63 మంది అరెస్టు చేయబడిరి ఇకముందు అటువంటి సంఘటనలు తలెత్తకుండా తగు కట్టుదిట్టాలు చేయబడుచున్నది

రచనాత్మక సేవాసమితి

[illegible] జాతీయ పక్షంగాను [illegible] ఇల్లెందు సమీపమైన ఆంధ్రజాతీయ పక్షం పేరు రచనాత్మక సేవాసమితి అని మార్చుచు తీరా నించిరి [illegible] పక్షంవారు గత సమావేశంలో రాజకీయ [illegible] విరమించుచు తీర్మానించిరి రచనాత్మక సేవాసమితి కార్యక్రమం [illegible] మొదటివారంలో సింగరేణిలో జరుగుటకు నిశ్చయింపబడినది

బళ్లారిలో కాలేజి అవశ్యకత

ప్రభుత్వమునకూ విశ్వవిద్యాలయమునకు ప్రజల విజ్ఞప్తి

బళ్లారి ఫిబ్రవరి 7 బళ్లారి కంటోన్మెంటు ప్రధాన పట్టణంలో మొదటిది కాలేజీ కొరకు తీర్పుట న్నరాష్ట్ర ప్రభుత్వ ముద్రాసు విశ్వవిద్యాలయముల ప్రధాన కార్యాలయ అని విజ్ఞాపి చుచు న్న కొచ్చట పాబమూర్తి మైదాన లో జరిగిన బహిరంగసభలో తీర్మాని ప బడెను బి యం కే ఎ ఎ సిద్ధప్పగారు పథకపు అధ్యక్షుడు వసిం చిరి యన్ అర్ గా గారితిరా యుపన్యాసి చుచు, బళ్లారిలో కళ కాలేజీ లేనందుగా కావలసిన విద్యార్థులు ముద్రాసు విశ్వవిద్యాలయపు ప్రభుత్వము విశ్వవిద్యాలయము యీ కాలేజీపై నిధిని తీర్చ ని ఇవలసి ట్టలో లేక పోయే ప త్పర చిరి సూచిస్తేయుచు దుట శోచనీయమనియు యీ ప దర్శనమ ప్రధానాయకులు యా ప్ర లక్ష ధిని మాంచేసి మహాత్మా గా ? స్మారక కళాశాల అని ఒక మూలన కాలేజీ పెట్టి మంచి మహాత్మ మనియు చెప్పిరి (?)

బార్‌లో ఉన్న ఎటికీ లేక పోయిన ఎటికీ యీపాఠశాల తమకు అత్యంత ప్రియమైనదిగా నుండగలదనీ చెప్పిరి ఈ దర్శనార్థ శ్రీమతి అరుణా చౌదరీగారు కడుపుడిమెక్కడను పాటిరి

పెనకబడిన జాతుల సాంఘిక సేవా సమితి తరఫున కాందిశీక పునరావాసవిధికి గాను మిలిటరీ గవర్నరు గారికి రు 111లు సమర్పించబడెను.

ఆదిమవాసుల అభివృద్ధి

మిలిటరీ గవర్నరు సందేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 7 ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిమవాసుల అభివృద్ధికి సంస్థాన ప్రభుత్వం కృషిచేయగలదని హామీనిచ్చుచు హైదరాబాద్ మిలిటరీ గవర్నరు చౌధరీగారు ఆదిమవాసుల కొక సందేశమిచ్చిరి ఈ సందేశమును ఆదిలాబాద్‌కు 28 మైళ్ళ దూరంలో గల ఇచ్చాపురంలో ఆదిమవాసుల సంత జరుపుకొను సందర్భంలో బ్రిగేడియర్ వర్మగారు చదివిరి ఈ సంతకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి 4 వేలమంది ఆదిమ వాసులువచ్చిరి ఆదిమవాసుల అభివృద్ధికి సంస్థాన ప్రభుత్వం కృషిచేయగలదనీ, శాంతి భద్రతలను కాపాడుటలో వారు ప్రభుత్వంతో సహకరించ వలసిందనీ సందేశంలో తెలియజేయబడెను హైదరాబాద్ ప్రభుత్వంలోని గ్రామ పునర్నిర్మాణశాఖ సభ్యుడు నవాబ్ జైనయార్ జంగ్ గారు ప్రసంగించుచు ఆదిమవాసుల అవసరాలను ప్రభుత్వం గుర్తించినదనీ వాటిని నెరవేర్చగల దని తెలియ యిచ్చిరి

తిరుపతిలో సభలపై నిషేధము

సూరంపూడి శ్రీహరిరావు అరెస్టు

పోలీసు కస్టడీలోని దీక్షుని మరణ మర్మాలు సూచనా లు

(స్వీయ విలేఖరి)

తిరుపతి ఫిబ్రవరి 7 ఇర్వురి పోలీసు స్టేషనులలో రామన్ నాయర్ అనే నిరాహారదీక్షలో నున్న మధ్యంతరమైన ప్రజల లో చెన్నపట్టణ ఆలజడి పర్యవసానముగా నేడు సూరంపూడి శ్రీహరిరావుగారు అరెస్టు చేయబడుట పట్ల పై నిషేధము విధింపబడుట జరిగెను.

తోటలో పైన పేరు కూడ పాయుచు కోలుపు పీర గరుగ ఏర్పాటు చేయబడెను. మరణించిన రామన్ నాయర్ కార్యక్రమములో ఘట్టాలపట్ల నియంత్రణ కాని పక్షి జరుగుటకు చాలాగు ధే పోలీసులు మాధ్య లూడి శ్రీహరిరావుగారిని అరెస్టు చే వ్యక్తిలో తీసుకుపోయిరి తిరుపతి కొండకు టికి ఒక లారీలో పోలీసులు రిజర్వు బలగాలు తుపాకు తో నభ జరు చోటికి వచ్చి అక్కడ నభ లేమీ జరు కాదని రిగురిక చే ఎక్కువ మంది కచోటు కూడి ని వరాదనీ కలెక్టరు వారు 144 వ సెక్షన్ ప్రకారము నిషేధించిన దంటూ రాపేసి అవ్యవటేరిన ప్రజను చెదరగొట్టిరి ప్రజలు బాటాచేయకుండా వెళ్ళిపోయిరి రామన్ నాయరు భార్యను పోలీసువారు జీపులో తీసుకుపోయిరి డిప్యూటీ కలెక్టరువద్ద అమెరికా వాజ్మూల మిస్పించినట్లు తెలిసినది జిల్లా అధికారులందరు ఇర్వురినే మకాం చేయుచున్నారు

నిషేధ ఉత్తరువు పోలీసుచట్టం 30 వ సెక్షను ప్రకారం చేయబడినదనీ, 144 వ సెక్షన్ ప్రకారము కాదని కలెక్టరుగారు ఒకపత్రికా ప్రతినిధికి తెలిపినట్లు తెలిసినది.

పౌరసభలో తీర్మానం

6-వ తేదీ సాయంకాలం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్త సభ్యుడు గొట్టిముక్కల రామచంద్రరావుగారి అధ్యక్షతన జరిగిన పెద్ద బహిరంగసభలో తిరుపతి పోలీసుస్టేషనుకు చెందిన సర్కిల్, సబ్ ఇన్‌స్పెక్టర్లను, పోలీసులను వెంటనే సస్పెండుచేసి, వారిని అరెస్టుచేయాలనీ, పోలీసు స్టేషనులో రామన్ నాయర్ మరణమిషయమై విచారణచేయుటకు హైకోర్టు జడ్జీల హోదాగల వ్యక్తులతో ఒక న్యాయనిర్ణయ సంఘమును వెంటనే ఏర్పాటుచేయవలెననీ, ఇంతవరకూ ఈ సందర్భములో అరెస్టు చేయబడినవారినందరినీ, చేనురతుగానో, హామీనుమీదనో 9-వ తేదీ సాయంత్రంలోగా విడుదలచేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానములు చేయబడెను పోలీసు, మిలిటరీ యూనిఫారాలపై ఇంగ్లండగల బ్రిటిష్ పరిపాలనా చిహ్నమగు, 'కిరీటము'ను తొలగించవలెనని భారతప్రభుత్వమును కోరుచు మరొక తీర్మానము చేయబడెను

ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు, 3 ఉద్యోగ బృందములో ప్రస్తుతము ప్రబలుచున్న అనీతిని ఖండించుచు, ప్రజలుకూడ నీతిగ చరించుచు, కాంగ్రెసులోను, ప్రభుత్వములోనూ గల అవినీతిని తొలగించుటకు పాటు పడవలెనని సభలో ఉద్బోధించిరి

సూరంపూడి శ్రీహరిరావుగారు ఉపన్యసించుచు, పోలీసు అధికారులు కక పోర్టుమార్టం తర్వాత గార్డు ఇచ్చిన సర్టిఫికెటును ప్రజల ప్రతినిధులకు చూపించి ఉన్నట్లయితే ఈ ఆలజడి కలిగేదే కాదనిరి తిరుపతికి రిజర్వు పోలీసులను రప్పించుటకూడ అనవసరమని, ప్రజల కోర్కెల విషయంలో పోలీసులింకా పాతపద్ధతులే అవలంబిస్తున్నారనీ, ఇది సందర్భమనిరి అదనపు పోలీసు బలగం ఉండుటే ప్రజలను రెచ్చగొట్టుచున్నదనీ కనుక అధికారులు ఆ బలగమును వెంటనే ఉపసంహరించ వలెననిరి ఊరేగింపు జరుపుచున్న ప్రజలు పోలీసు స్టేషనుపై రాళ్ళు రువ్వుటకు పోలీసుల ప్రవర్తనే కారణమని కూడ వారనిరి

రామచంద్రరావు, సత్యనారాయణమూర్తిగార్లు ఈ అలజడి పూర్వాపరములను పరిశీలించు నిమిత్తము నేడు వచ్చిరి రామన్ నాయరుభార్య, నలుగురు బిడ్డలు కూడ నేడు వచ్చిరి

కృష్ణాజిల్లాలో ధాన్యసేకరణ

జనవరిలో 75 వేల టన్నులు

మచిలీపట్నం ఫిబ్రవరి 6 కృష్ణాజిల్లాలో 1949 జనవరిలో దాదాపు 75 వేల టన్నులధాన్యం సేకరించబడినదని, ఈ ధాన్యము భారత ప్రాంతాలకు పంపెదరని అధికారిక్యా తెలిపినది

భారత్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్., ఢిల్లీ.
1947-వ సంవత్సరము డిశంబరు 31-వ తేదీతో అంతమైన అయిదేండ్ల వాల్యుయేషనులో దిగువ ఫలితములను తెలుప సంతసించుచున్నారు
మిగులు రు 28 లక్షలు పైగా
పాలిసి హోల్డర్లకు ఘంచి బోనసు కంపెనీవారు డిక్లేరు చేయ గలుగుటకు వీలైనది

యావద్బీమా	ఎండోమెంటు
రు 1,000 కు సాలుకు రు 8/ లు	రు 1,000/- కు సాలుకు రు 6/-లు

ఇంకను
భీమాచేసిన మొత్తములో నేయికి రు 2/-ల గోల్డెన్ జూబిలీ బోనస్
భారత్
ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
ఢిల్లీ.